తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 15 డిసెంబర్ 2024 | పేజీలు-20

# ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి



## హాస్టల్స్ లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించిన రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా హాస్టల్లో విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టగా జిల్లాల్లోని వివిధ వసతి గృహాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ వికారాబాద్ జిల్లా ఎన్న పల్లి చౌరస్తా లోని టీజీఎంఆర్ జే సి) మైనార్టీ పాఠశాల, జూనియర్ కళాశాల (గర్ల్స్) లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా రాష్ట్ర తెలంగాణ సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. కళాశాలలో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. స్టోర్ రూం ను సందర్శించి, సన్నబియ్యం, నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన సభా పతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్ చార్జీలు పెంచడం, 200 కష్మోటిక్ చార్జీలు పెంచిన డైట్ మెనూ ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం - మిగతా2లో

# గురుకులాలపై ఉన్న అపోహలు తొలగిస్తాం

**16 ఏండ్ల తర్వాత డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచినమ్**

**గ్రీన్ చానల్ ద్వారా ప్రతినెలా 10 లోపు నిధులు**

**విద్యార్థులపై పెడుతున్నది ఖర్చు కాదు పెట్టుబడి**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**



**మొయినాబాద్ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):**

గురుకులాలపై ప్రజలకు ఉన్న అపోహ తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరులోని ఎస్సీ రెడిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ మెనూను ఆవిష్కరించారు. అనంతరం మద్రాసు ఐఐటీ, ఓయూ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించిన పలువురు విద్యార్థులకు ల్యాబ్ టాప్లు, నగదు బహుమతులు అందజేశారు. తర్వాత ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే వాళ్లకు తక్కువ టాలెంట్, ప్రైవేట్ స్కూళ్లలో చదివే వాళ్లకు ఎక్కువ టాలెంట్ ఉంటుందని ఒక అపోహ బలంగా నాటుకుపోయిందన్నారు. కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎంత ప్రయత్నం చేసినా వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఇమేజీని పెంచకపోవడంతో పాటు ప్రైవేట్ స్కూళ్లలో చదువుకుంటేనే నాణ్యమైన విద్య అందుతుందని పేరెంట్స్ నమ్మడం కూడా ఇందుకు కారణమన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని, వెల్ఫేర్ రెడిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలను మల్టీ టాలెంటెడ్ ఎడ్యుకేషన్ హబ్లుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పీవీ నరసింహరావు ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు మొట్టమొదటి సారి రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని పెట్టారని, గుర్తుచేశారు. నల్గొండలోని మునుగోడు నియోజకవర్గంలోని సర్వేల్లో - మిగతా21లో

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందిస్తున్నాం



**సంగారెడ్డి ,డిసెంబర్ 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలను నీటి నుంచి నూతన మెనూ అమల్లోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర అటవీ , పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - మిగతా2లో

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రికొండా సురేఖ
- హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నూతన డైట్ మెనూ ప్రారంభించిన మంత్రి.
- పదహారేళ్లుగా పెరగని డైట్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.
- ప్రతిరోజు చికెన్, గుడ్డు, మటన్ లలో ఏదో ఒకటి ఉండేలా మెనూ రూపొందించాం.
- మెనూ ప్రకారం తప్పనిసరి విద్యార్థులకు భోజనాలు.
- పిల్లలు ఆరోగ్యం ప్రభుత్వానికి ముఖ్యం.



# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

సెంచరీ జూనియర్ కళాశాల ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో ఈరోజు నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు అయ్యారని అన్నారు. గురుకుల విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆడపిల్లలకు మంచి డైట్ ఇవ్వాలి, కానీ గత ప్రభుత్వం వారికి ఇవ్వలేదన్నారు . దీంతో బాలికలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు . 16 సంవత్సరాలుగా పెరుగని డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలోని ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనంలో నూతన మెనూ ప్రకారం చికెన్, గుడ్డు, మటన్ లలో ఏదో ఒకటి ఉండేలా మెనును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మెనూ ప్రకారం తప్పనిసరి భోజనాలు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వానికి పిల్లల ఆరోగ్యమే ముఖ్యం అన్నారు. నూతన డైట్ విధానం వల్ల ప్రభుత్వాన్ని పై కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ పిల్లలు ఆరోగ్యాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిపారు. గతంలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించకుంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులది, ప్రజా ప్రతినిధులదని అన్నారు. కాంట్రాక్టర్లు విద్యార్థులకు సరైన భోజనం అందించకుంటే వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షం ప్రభుత్వం ను ఇలా అబాసపాలు చేయాలో చూద్దాం అని కాసు కూర్చున్నారు. ప్రిన్సిపల్ ప్రతిరోజు వంట తయారీ సమయాల్లో భోజన



శాలను పరిశీలించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని అధికారులు తనిఖీలు చేయాలన్నారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యా అన్నారు. నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నట్లు తెలిపారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం చిత్తుచిత్తులతో పనిచేస్తున్నట్లు తెలిపారు . బాగా చదివే విద్యార్థులని అందరూ అభినందిస్తారు. అలాంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టుదల కృషి ఏకాగ్రత ఉంటే అనుకున్న గమ్యాన్ని సాధించవచ్చు అన్నారు. . పిల్లలను తల్లిదండ్రులు తిట్టవద్దు అని, మార్కులు రాకపోయినా బుజ్జగించి నచ్చ చెప్పాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు చాలా సెన్సిటివ్గా తయారయ్యారన్నారు. పిల్లలతో కుటుంబ సభ్యులకు మాట్లాడుకుని సమస్య పరిష్కరించుకోవాలి అన్నారు. అప్పుడే విద్యార్థులు మంచి నడవడికతో ఉత్తమ పౌరులుగా మారతారన్నారు. ఈ సందర్భంగా గురుకుల జూనియర్ కళాశాలలో స్టోర్ గదిని రికార్డులను మంత్రి పరిశీలించారు అనంతరం కళాశాల విద్యార్థులతో మంత్రి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు . వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడనున్నట్లు తెలిపారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాల విద్యార్థులు డైట్ చార్జీ లు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అన్నేలా చూస్తున్నదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఎనిమిది సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు, 16 సంవత్సరాల తర్వాత కాస్పెండెక్ చార్జీలు పెరిగాయి అన్నారు. దీంతో పాటు విద్యార్థులకు కామన్ మెనూ ప్రభుత్వం రూపొందించింది అన్నారు విద్యార్థిలకు పౌష్టికాహారం అందించేలా ఆకుకూరలు, గుడ్లు, చికెన్ ,మటన్, నెయ్యి పప్పు దినుసులు ఉండేలా ప్రభుత్వం కామన్ మెనూ రూపొందించింది అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు భోజనం అందించేలా చూడాల్సిన బాధ్యత గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సంక్షేమ అధికారులదే అని అన్నారు. నేను ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టకుంటే కఠిన చర్యలు తీసుకొని ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు హత్నూర సోషల్ వెల్ఫేర్ కళాశాలలో విద్యార్థులకు నీట్, ఐఐటి కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐఐటి, ఎన్ఐటి ,నీట్ ర్యాంకుల సాధనలో హత్నూర్ కళాశాల సెటరాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచిందన్నారు. గత ఏడాది కళాశాల నుండి ఐఐటి, ఎన్ఐటి ,నీట్ లలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను పూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు తాను సైతం సంక్షేమ వసతి గృహంలో చదువుకొని ఐఐటీలో 936 ర్యాంక్ సాధించి ఢిల్లీ ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి సివిల్స్ లో ఐఏఎస్ గా ఎంపికైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ స్వప్న., ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ , ఆర్ సి లు, ఆర్ ఐ శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు , సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రాజన్న సిరిసిల్ల :** దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగా, మెడిటేషన్ అలవర్చుకోవాలి. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ తరగతి గదులు కలియతిరిగి, విద్యార్థులతో ముచ్చటించి సమస్యలపై ఆరా, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుదన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలి, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృదం, ఎల్లారెడ్డిపేట్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట :** సంక్షేమ హాస్టల్లలో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి మిరుదొడ్డి మండలం అల్వాల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి గురుకుల విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, డార్మెంటరీ, కిచెన్ మరియు డైనింగ్ హాల్ ను సందర్శించి పరిశుభ్రతను, వంట సామాగ్రిని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించి కంప్యూటర్ లో బేసిక్ పరిజ్ఞానంను అందించాలని, లైబ్రరీలో గొప్ప వ్యక్తుల బయోగ్రఫీబుక్స్ ను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం కొత్త డైట్ మెనూ చార్ట్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200 % పెంచడం జరిగిందని అన్నారు. కొత్త డైట్ ప్రకారం రోజు వారిగా మెనూ రూపొందించడం జరిగిందని దీని ప్రకారం ఉదయం స్నాక్స్, బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ను మెనూ ప్రకారం మాంసాహారంను నిర్ణిత రోజులలో పరిశుభ్రంగా వండి విద్యార్థులకు అందించడం

## ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా చక్కగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

-మొదటిపేజీ తరువాయి



కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు.. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నా అంతటి వారు కావాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అలరింపజేశాయి. విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, తెలుగులో మరియు ఉర్దూలో ఇంగ్లీషులో మాట్లాడడం ఎవరికి సాధ్యం కాదని మైనార్టీ గురుకుల పాఠశాల బాలికలకే సాధ్యమని విద్యార్థులకు అభినందించారు. వికారాబాద్ జిల్లాలో ఏడు మైనార్టీ గురుకుల కాలేజీలు ఉన్నాయని, మీయొక్క సంకల్పంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మాటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఆర్ డి ఓ వాసు చంద్ర , కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ పాతిమా , వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం , కౌన్సిలర్ , ప్రజప్రతినిదులు , విద్యార్థులు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పుస్తకావిష్కరణ సభకు తరలిరండి

**– బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**జగదేవపూర్: డిసెంబర్ 14(ప్రజాజ్యోతి)**

ఈ నెల 15 న సిద్దిపేట విపంచి కళా నిలయం లో గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. శనివారం గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ నెల 15 న ఆదివారం ఉదయం పది గంటలకు సిద్దిపేట బైపాస్ రోడ్డులోని విపంచి కళా నిలయంలో జరిగే ప్రజా మహసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహ సభ కు ముఖ్య అతిధి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, కవి గాయకులు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్, డిబిఎఫ్



జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహసభలో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం, తరగని గని, లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు. ఈ మహసభను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు దళిత, బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, కరుణాకర్ రెడ్డి, ఈశ్వర్, పరశురామ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో కామన్ డైట్ కార్యక్రమం





**-మా నాన్న నిర్మించాడు నేను పునర్నిర్మాణం చేస్తా**

**-దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**రాయపోల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని మహాత్మా జ్యోతిరావు భాపులే బీసీ (బాలుర) గురుకుల పాఠశాలలో కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చూస్తుంటే ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని నమ్మకం,ఆత్మవిశ్వాసం కలిగిందన్నారు.కొన్నేళ్లుగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ ఎక్కువని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని అలాంటి అపోహలను తొలగించాలని ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఎఎస్, ఐపీఎస్ లుగా ఎంపికయ్యారని రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని డైట్, కాస్మోటిక్,మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచామని దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదన్నారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హత ఉందా?మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ ను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం.?ఎందుకు మనం ఆ ఆలోచ ఆ చేయకూడదు ఇది మన బాధ్యత కాదా అన్నారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లాంటివి విద్యార్థుల కోసం పెట్టేది ఖర్చు కాదు అది వారి భవిష్యత్ కు పెట్టుబడి కాదన్నారు.శ్రీమంతుడుకి ,పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుంది మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులలో ఉన్న ఇతర టాలెంట్ ను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని వారికి కావాల్సిన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ రావు,మండల విద్యాధికారి కనకరాజు, ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్,ఏపీఎం యాదగిరి, ప్రిన్సిపాల్ స్వప్న తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చందాపూర్ గ్రామ బిజెపి నూతన బూత్ కమిటీ నియామకం

**తొగుట డిసెంబర్14( ప్రజా జ్యోతి ):**



తొగుట మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి నూతన కమిటీ నియామకం బిజెపి తొగుట మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్, చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది చందాపూర్ గ్రామ 136 వ బూత్ అధ్యక్షులుగా ఆత్మకూరి శ్రీనివాస్ యాదవ్, సెక్రటరీ గా బెజుగామ రాజు ఎన్నుకోవడం జరిగిందీ ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, బెజగామ ఆంజనేయులు , ఎనుముల శ్రీనివాస్ యాదవ్, బొడ్డు పోచయ్య, నర్సిటి విజయ్ కుమార్, ఎనుముల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా దత్త జయంతి

**– అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించిన: రామకోటి రామరాజు**



**రాయపోల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం నాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు సందర్భంగా మాట్లాడుతూ దత్త అని పలికిన, స్మరించిన వెంటనే సంతుష్టి చెంది అనుగ్రహించే స్వామి దత్తాత్రేయ స్వామి అని అన్నారు. ప్రపంచంలో అన్ని నశిస్తాయి కానీ భక్తి నశించదన్నారు. శాశ్వతమైనది నామం భగవన్నామము ఒకటే అన్నారు.

## రామంచ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**– మండల పరిధి రామంచ**



**చిన్నకోడూర్ ,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

మండల పరిధి రామంచ గ్రామంలోని సురభి మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి హాస్పిటల్ పి.ఆర్.ఓ పరశురాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్నటువంటి కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్, సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## భోజనాలు నాణ్యతతో ఉండాలి కేజీబీవీ పాఠశాలను సందర్శించిన నాయకులు

**-విద్యార్థులతో కలిసి భోజనాలు చేసిన కాంగ్రెస్ లీడర్లు**

**తాండూర్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :**

వసతి గృహంలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప పేర్కొన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు తాండూర్ మండలం ఐసిఎల్ సిమెంట్ కర్మాగారం రోడ్డు మార్గంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, కళాశాల ( కేజీబీవీ)ను కాంగ్రెస్ నాయకులు సందర్శించి విద్యార్థులతో సహా పంక్తి భోజనాలు చేశారు. పాఠశాలకు సరఫరా చేసే బియ్యం నాసిరకంగా ఉంటే తాహసిల్దార్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంతో ఉండాలంటే వారికి అందించాల్సిన భోజనం కూడ నాణ్యతతో కూడిందిగా ఉండాలన్నారు. వసతి గ్రహాల్లోని విద్యార్థులకు భోజనాలు నాసిరకంగా ఉండడంతోనే అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేసిన వారిలో కాంగ్రెస్



మండల అధ్యక్షుడు నాగప్ప, నాయకులు ఉత్తమ చంద్,మల్కాపూర్ గని కార్మిక సొసైటీ డైరెక్టర్ కోతి గోపాల్,జగదీష్, చెంగోల్ గౌడి రాములు,ఉదండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మీనాజ్, తదితరులు ఉన్నారు.

## త్వరలో తాండూర్ కు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్

**-విద్యార్థులు ఎవరు కూడా పస్తులు ఉండొద్దు**
**-భోజనంలో నాణ్యత తగ్గితే చర్యలు తప్పవు**
**-మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసాం**
**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి :**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులపై అధ్యాయనం చేసే ప్రక్రియలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన వ్యక్తితో పాటు మంచి భోజనాన్ని అందించడమే లక్ష్యమన్నారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలపై ఆరా తీశారు.తదుపరి విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ప్రభుత్వం సూచించిన విధంగా కామన్ డైట్ మెనూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు , దీనిలో భాగంగా విద్యార్థులపై ఖర్చు పెట్టే ప్రతి పైసా అది ఖర్చు కాదు రేపటి బంగారు తెలంగాణకు పెట్టుబడి లాంటిదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా విజయోత్సవాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 14 మాజీ ప్రధానమంత్రి దివంగత నేత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు కావడం అలాగే బాలల దినోత్సవం రోజున విజయోత్సవాలను ప్రారంభించడంలోనే , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు విద్యార్థులపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమయ్యే ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం కావడంలో ఎంత ప్రాతినిత ఉంటుందో ముఖ్యమంత్రి స్వయంగా నిర్ణయిస్తారన్నారు. మాక్ అసెంబ్లీ నిర్వహించి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడటం జరిగిందని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా భావించి రాష్ట్ర బడ్జెట్ లో 7 శాతానికి పైగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నేటి విద్యార్థులే, రేపటి తెలంగాణ పునాదులని అట్టి పునాదులు గట్టిగా ఉంటేనే తెలంగాణ గట్టిగా ఉంటుందని విద్యార్థుల పట్ల కులం, మతం అనే తారతమ్యం లేకుండా గురుకుల పాఠశాలలను అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకెచ్చే ప్రయత్నంలో భాగంగానే ఇంటర్ నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వీటి నిర్మాణం కోసం ఒక్క ఏడాదిలోనే ఐయిదు వేల కోట్ల నిధులు ఖర్చు చేయడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మన తాండూరు లో కూడా ఈ పాఠశాల ఏర్పాటు చేయబోతున్నమని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థి కూడ స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నదే లక్ష్మన్నారు. విద్యార్థులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. త్వరలోనే తాండూరులో కూడా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమములు నాయకులు పాల్గొన్నారు.

## ఒగ్గుడోలు శిక్షణ శిబిరాంటి సద్వినియోగం చేసుకోండి

**యలాల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ మరియు శ్రీ మల్లికార్జున ఒగ్గు కళ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఒగ్గుడోలు శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు నియోజకవర్గం కురుమ సంఘం ప్రోత్సాహంతో ఈ శిక్షణా శిబిరాన్ని 20 రోజులపాటు నిర్విరామంగా నిర్వహించనున్నామన్నారు ప్రతిరోజు 10 గంటల పాటు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. డిసెంబర్ 18న యాలాల మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామంలో ఈ శిక్షణ శిబిరం ప్రారంభం కానుంది అన్నారు. వంద మంది విద్యార్థులకు ఈ శిక్షణ ద్వారా ఒగ్గుడోలు పై పూర్తి అవగాహన తో పాటు పూర్తి స్థాయి ప్రావీణ్యత



అందించనున్నామన్నారు.

## మెను పాటించాలి



**జగదేవపూర్: డిసెంబర్ 14(ప్రజాజ్యోతి)**

వసతి గృహాలలో మెను ప్రకారం విద్యాభ్యాసం భోజనం అందించాలని ఎంపిడిఓ యాదగిరి, ఎంఈఓ మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్, గురుకులలో మెను ఛార్జీలు పెంచడంతో మెను అమలు విధానాన్ని శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు . జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ఎస్సీ, బిసి హాస్టల్లో మధ్యాహ్నం కామన్ మెనును ఎంఈఓ మాధవరెడ్డి ప్రారంభించారు. అలాగే జగదేవపూర్ లో బాలికల వసతి గృహంలో ఎంపిడిఓ యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త మెనును అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కొత్త మెనుతో విద్యార్థులకు పౌష్టి కాహారం పుష్టిగా లభిస్తుందని వివరించారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వసతి గృహల చుట్టు శుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో కామన్ డైట్ ఇనాగరేషన్ ప్రోగ్రాం



**హుస్నాబాద్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో కామన్ డైట్ ఇనాగరేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది. దీనికి పట్టణ ఇన్చార్జ్ తహసిల్దార్ రుక్మిణి, అకాడమిక్ కోఆర్డినేటర్ మిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం వారికి కనీస మెస్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా ప్రోగ్రాం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాలకు ఒకే బోజన ప్రణాళిక అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యలక్ష్మి, పాఠశాల కోఆర్డినేటర్ మానస, కళాశాల కోఆర్డినేటర్ అయేషా నిక్హత్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 19 సర్వే నంబర్ భూ బాధితులకు వచ్చే వారం నుండి ఉచిత లేఔట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి జైన్**



**కొడంగల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్:**

కోడంగల్ మండలము, అప్పాయిపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 19 లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు వెటర్నరీ కళాశాల ఏర్పాటు కొరకు తమ భూములను స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులకు DTCP LAYOUT లో ఒక ఎకరానికి 125 గజాల చొప్పున ఉచితముగా రిజిస్ట్రేషన్ లు వచ్చే వారమునుండి చేస్తారని వికారాబాద్ జిల్లా కలెక్టర్, ప్రతిక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు.

## అరుణోదయ సంస్కృతిక కార్యక్రమాలకు హాజరైన తెలంగాణ ఉద్యమకారులు




**కొడంగల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్:**

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమైక్య 50 వసంతాల వార్షికోత్సవం మహా సభలలో దేశ ప్రజలపై పాశిష్టుదాడిగా- ప్రపంచ వ్యాప్త యుద్ధ ఉన్మాదంగా పరిణామిస్తున్న "బ్రాహ్మణీయ ఆధిపత్యం మత చాందసవాదం-సాంస్కృతిక సామ్రాజ్యవాదం"లపై గలమెత్తుతూ అరుణోదయ సంస్కృతిక సమైక్య ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గౌరవ అధ్యక్షురాలు ప్రజా నాయకురాలు, కామ్రేడ్ విమలక్క అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలిసి పాల్గొన తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్, బహుజన ఉద్యమ నాయకుడు సాలేటి వెంకట్, అంబేద్కర్ వాదులు సయ్యద్ పల్లి రాములు, లక్ష్మణ్ నాయక్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కొకపేటకు బయలుదేరిన కురుమ సంఘం నాయకులు

**చేర్యాల ప్రజాజ్యోతి :**

కురుమ సంఘం భవన ప్రారంభోత్సవానికి శనివారం బయలుదేరి వెళ్లారు సిద్దిపేట జిల్లా కురుమ సంఘం నాయకులు చేర్యాల మద్దూరు దూల్మిట్ట కొమురవెల్లి నాలుగు మండలాల నుంచి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొరే ఎల్లయ్య సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని ఆధ్వర్యంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనుకయ్య మద్దూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యా మహేష్ చేర్యాల మండలం సోషల్ మీడియా కో కన్వెనర్ గౌండ్ల శ్రీనివాస్ ఈరుమల్ల రవి కుమార్ ఈరు మల్లయ్య శ్రీనివాస్ ఒగ్గు రమేష్ శిగుల్ల కొమురయ్య బండారి అంజయ్య మీసా సత్యనారాయణ వెళ్లారు.

## సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును ప్రారంభించారు.

**– చౌదాపూర్ మండల తాసిల్దార్ ప్రభులు, ఎం.ఈ.ఓ రామచందర్**

**చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 14 :**




వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ బాలుర వసతి సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చౌదాపూర్ మండల తాసిల్దార్ ప్రభువులు, ఎం.ఈ.ఓ రామచందర్, హాస్టల్ వార్డెన్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ రామచందర్ మాట్లాడుతూ పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములుగా,భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా అంతకముందు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు.ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ స్కూళ్లల్లో క్వాలిఫైడ్ టీచర్లు,మంచి వసతులు,మంచి జీతాలు ఉన్నా,ఎందుకు ప్రమాణాలు పెంచలేక పోతున్నామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది చదువు తుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టాలెంట్ ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ స్కూళ్లలో తక్కువగా ఉంటదన్న అపోహను తొలగించాల్సిన అవసరం ఉంది. ఈ స్కూళ్లల్లో చదువుతున్న వారు అనాదలు కాదు.వాళు రాష్ట్ర సంపద అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.8 ఏళ్ళ నుంచి డైట్ చార్జీలను పెంచలేదు.16 ఏండ్లుగా కాస్మోటిక్ చార్జీలను పెంచలేదు.ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలను 212 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచాం. గతంలో ఆరు నెల్లకో సంవత్సరానికో ఒకసారి నిధులు విడుదల చేసే వారు. ఇప్పుడు ప్రతి నెలా 10 వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు.భవిష్యత్తులో కూడా రెసిడెన్షియల్ స్కూళ్లను పరిశీలిస్తా. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి వారిని భాగస్వాములను చేయడం ద్వారా వారికి అవసరమైన ఆహారాన్ని వారే ఎంపిక చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. ప్రతిసారీ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏదో ఒక సమస్య తెచ్చిపెట్టడం కాకుండా ఎంతో ముందుగానే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించారు. కుట్టు పనికి ఇచ్చే రుసుమును కూడా రూ.25 నుంచి రూ.75 కు పెంచారు. స్కూళ్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారు. విద్యార్థులకు ఎప్పుడు కూడా నాణ్యమైన భోజనం అందాల చూడాలని అన్నారు. సమావేశానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ఫోన్లకు ఎప్పుడు దూరంగా ఉంచాలని చదువు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రు తగు సూచనలు అందించారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు చౌదాపూర్ మండల తాసిల్దార్ ప్రభులు, ఎం.ఈ.ఓ రామచందర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నరేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు లింగప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**మోమిన్ పేట్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**



మోమిన్ పెట్ సిఐ నవీన్ కుమార్ చదువుతోపాటు విద్యార్థులకు ఆహారం ఎంతో ప్రాముఖ్యమైనదని మోమిన్ పెట్ సిఐ నవీన్ కుమార్ అన్నారు శనివారం మోమిన్ పెట్ ఎస్సీ హాస్టల్ లో సీఐ నవీన్ కుమార్ తో ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి ఆర్ ఐ గోవర్ధన్ తో పాటు రెవెన్యూ సిబ్బంది కలిసి సందర్శించారు ఈ సందర్భంగా పల్లె చదువుతోపాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అవసరమని ఆయన అన్నారు విద్యార్థులు పాఠశాలలో హాస్టల్లో క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు హాస్టల్లో విద్యార్థులను ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో రాత్రివేళ లైట్లు ఉన్నాయా వాటర్ ఉన్నదా ఏవైనా విష సర్పాలు తిరుగుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే పై స్థాయిలో ఉన్న అధికారులకు కానీ హాస్టల్లో వాడని కానీ తెలపాలని విద్యార్థులకు సూచించారు వేరే గ్రామాల నుంచి వచ్చి హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు కష్టపడి చదివితే ఫలితం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మోమిన్ పేటలో అరిగే సురేష్ విందు కు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**మోమిన్పేట్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి )**



మోమిన్పేట్ మండల కేంద్రంలోవిందు కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనందు హాజరయ్యారు శనివారం మండల కేంద్రంలో అరిగే సురేష్ వివాహం చేసుకున్న శుభ సందర్భంలో ఏజీఆర్ ఫంక్షన్ హాల్ లో విందు కార్యక్రమా న్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దంపతులను ఆశీర్వది ంచి ఎల్లకాలం సుఖ సంతోషాలతో నవ దంపతులు గడపాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మూమెంట్ టిఆర్ఎస్ అధ్యక్షుడు దబ్బాని వెంకట్ శ్రీకాంత్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ మండలంలో బాలుర హాస్టల్ ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్**



**బషీరాబాద్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ హాస్టళ్ళు,అన్ని గురుకులాల్లో డైట్,కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా బషీరాబాద్ మండలం లోని బాలుర సంక్షేమ హాస్టల్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళాల్ నరసింహులు గౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, ఎంపీడీవో విజయ్ కుమార్ తో కలిసి సందర్శించి, విద్యార్థుల యోగ క్షేమాలను తెలుసుకున్నా అనంతరం హాస్టల్లో ఉన్న సౌకర్యాలను తనిఖీ చేసి, వంట గదిని సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది .ఈ సందర్భంగా వెంకటేష్ మహారాజు మాట్లాడుతు తెలంగాణ లో గురుకుల పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని గొప్ప స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ అనిల్ కుమార్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ కుమార్, డైరెక్టర్ సత్యం, మునీర్, సిద్దు కాలీద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టిక ఆహారం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం..

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**




**పరిగి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఒక విధమైన ఆహారం అందించాలన్న సంకల్పంలో చేపట్టిన కామన్ డైట్ మెనూ నేటి నుంచి ప్రారంభమైందని పరిగి డాక్టర్ టి. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పరిగిలోని యంజేపిటిబిసి గురుకుల సంక్షేమ హాస్టలను, విద్యారణ్యపూరిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ టిజిటిడబ్ల్యుఆర్) గురుకుల హాస్టల్ ను, పరిగి పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కామన్ డైట్ను ఆవిష్కరించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులను స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ హరిత, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం చేస్తున్న సందర్భంగా విద్యార్థుల నుంచి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచి మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 40 శాతం చార్జీలను పెంచారని అన్నారు. కావున విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం మరియు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తోనే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. దేవుడు అందరికీ సమాన మేధస్సు ఇచ్చారని కావున ఇలాంటి వసతులు అందరూ వినియోగించుకొని ఒక లక్ష్యం పెట్టుకొని చదువుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వాడుకొని మీరు ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు. పేదరికం విద్య కు ఇబ్బంది కాకూడదు అని ప్రభుత్వ సంకల్పం అని, ఏ అవసరమున్న తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి సంక్షేమ హాస్టల్లో ఎలాంటి సమస్యలు లేవు

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ గారు అన్నారు. 14వ వార్డ్లో బీసీ సంక్షేమ హాస్టల్ ను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు అందుతున్న భోజన వసతులు పరిశీలించారు. నేటి నుండి అమల వుతున్న కొత్త డైట్ మెనూను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆలకుంట మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోల్చితే సంక్షేమ హాస్టల్లో ఎలాంటి సమస్యలు లేవని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సిఎం రేవంత్ రెడ్డి అన్ని సమకూర్చుతున్నారని విద్యార్థులు ఎలాంటి అపోహ పెట్టుకోవద్దని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారి మాటలను ఎవరు పట్టించుకోవద్దని అన్నారు. బియ్యం సరిగా ఉడకటం లేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చారని వెంటనే మంచి బియ్యం అందించేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే బియ్యం అందజేస్తామని అన్నారు. ఈరోజు నుండి కాస్మోటిక్ చార్జీలు పెరుగుతున్నాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో 3 తరగతి నుంచి 7 తరగతి వరకు 950 రూపాయలు చెల్లించే వారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1330 రూపాయలు చెల్లించను నుందని అలాగే గత ప్రభుత్వంలో 8 తరగతి నుంచి 10 తరగతి వరకు 1100 రూపాయలు చెల్లించే వారిని కాంగ్రెస్ వచ్చాక 1540 రూపాయలు ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు గత ప్రభుత్వం 1500 రూపాయలు చెల్లించగా కాంగ్రెస్ ప్రభుత్వం 2100 రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. పెరిగిన కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విద్యార్థుల కు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ దళిత పర్వ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సంపతి సందీప్ అనిల్ రఘు పాల్గొన్నారు

# ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు

**– సోషల్ మీడియా జిల్లా చైర్మన్ మామిడాల ప్రవంతి**



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

రాష్ట్ర ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎన్ ఎస్ యూ ఐ పార్టీ సోషల్ మీడియా జిల్లా చైర్మన్ మామిడాల ప్రవంతి అన్నారు. సిద్దిపేట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత మూడు రోజుల నుండి ఇల్లు లేని నిరుపేదల అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు అందజేస్తుం దన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మంచి కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్ల పథకం తెచ్చారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారందరికీ తెలిపారు. రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ స్నేహ సిలవేణి, రాజు, కిషోర్ అర్జున్ ,ఆకాష్ సర్వేలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్**



**కొమురవెల్లి ప్రజాజ్యోతి:**

మండలంలోని లెనిన్ నగర్ గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కోసం ఇంటింటికి సర్వే నిర్వహించడం జరుగుతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సనాధి భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు ఇస్తుందని వారు తెలిపారు, శనివారం రాష్ట్ర ప్రభుత్వం లెనిన్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుపేదలందరికీ ఇందిరమ్మ పక్క ఇల్లు ఇవ్వడం జరుగుతుందని గత బిఆర్ఎస్ పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని అవినీతికి తావు లేకుండా నిజమైన అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు సనాది నాగరాజు కార్యదర్శి దాసరి శ్రీనివాస్ దాసరి యాదగిరి పాల్గొన్నారు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాహశీల్దార్ వెంకటేష్, ఎస్ఐ పి శంకర్



బషీరాబాద్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో బీసీ గర్ల్స్ హాస్టల్లో శనివారం రోజు తాసిల్దార్ వెంకటేష్, ఎస్ఐ పి శంకర్ బిసి గర్ల్స్ హాస్టలను సందర్శించి విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంలో తాసిల్దార్, ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉచిత పుస్తకాలు ఉచిత దుస్తులు భోజనం వీటన్నిటికీ ప్రభుత్వం ఎన్నో నిధులు ఖర్చు పెడుతుందని అన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి ఎదగాలని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 201 కేసులు పరిష్కారం




పరిగి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):

పరిగి కోర్టు ఆవరణలో లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ నాగుల శిల్పా లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ 77, సివిల్ 1, ఎక్సైజ్ 12, పిఎల్సి 2, సైబర్ క్రైమ్ 49, సి సి ఎల్ /ఏ 42, సిసి 17, ఎస్టిసి ఎల్/ఏ 1, మొత్తం 201 కేసులను రాజీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ భక్త కుమార్, పరిగి డియస్పి శ్రీనివాస్, బలముకుందం, పి. శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాములు, వెంకట్ రెడ్డి, నరసింహారావు, రాము యాదవ్, ఖైసర్ పాషా, క్రిష్ణ రెడ్డి, శివ రెడ్డి, జయలక్ష్మి పాల్గొన్నారు.

## సియంఅర్ఎఫ్ చెక్కులను అందజేత

-తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామానికి చెందిన చాకలి.పెంటన్న మరియు డిడ్గి గ్రామానికి చెందిన అనిత కి సియంఅర్ఎఫ్ చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ వైస్ యంపిపి.వి.రాములు, మాజీ సోసైటి చైర్మన్ ధనసిరి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, న్యాల్కల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, ఇమామ్ పటేల్, జహంగీర్, మోతిరాం నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం కాలంలో పరిగి నియోజకవర్గం సమగ్ర అభివృధి లక్ష్యంగా పని చేస్తున్నా

-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):




పరిగి పట్టణములోని ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పరిగి నియోజకవర్గానికి సుమారు 7333 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. నేడు పరిగి కుల్కచెర్ల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరిగి పట్టణానికి అలాగే కుల్కచర్లకు వస్తున్నారని తెలిపారు. పూడూరు మండలం దామగుండం లో 3100 కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన చేయడం జరిగిందని, రైల్వే లైన్ పనులకు 3600 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం అయినవి ముమ్మరంగా సర్వే పనులు సాగుతున్నాయని తెలిపారు. 232 కోట్లతో నిధులతో అభివృధి పనులు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 23 కోట్ల రూపాయలు మంజూరు అయ్యి గ్రామాల్లో సిసి రోడ్లు కొన్ని పూర్తి అయి, మరి కొన్ని కొనసాగుతున్నవి..ఎస్టీ వెల్ఫేర్ ద్వారా 20 కోట్లతో ఎస్టీ తాండా లకు బిటి రోడ్ల నిర్మాణం అవుతున్నవి. 20 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా బిటి రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. 10 కోట్ల రూపాయలతో ఎస్డిఎఫ్ పనులు పూర్తి చేశాం అని, ...బోర్ మోటార్లు, హై మాస్ట్ లైట్స్ లాంటి పనులు చేపట్టాం అని ఎమ్మెల్యే తెలిపారు. 50 కోట్ల రూపాయలతో లాల్ పహాడ్ కంకల్ డబల్ రోడ్డు పనులు మంజూరు అయి పనులు నడుస్తున్నవి అని, 80 కోట్ల రూపాయలతో ఘడ్సింగాపూర్ రంగారెడ్డి పల్లి రోడ్డు మంజూరు అయ్యాయని తెలిపారు. 7 కోట్లతో నస్కల్ బ్రిడ్జి మంజూరు అయిందని తెలిపారు. 4 కోట్లతో జాఫర్ పల్లి వద్ద అర్బన్ పార్క్ డెవలప్మెంట్ శంకుస్థాపన కార్యక్రమము అయిందని తెలిపారు. పరిగి మున్సిపల్ లో 16 కోట్లతో సాగునీటి, 25 కోట్లతో రోడ్లు మరియు కాలువల ఏర్పాటు, అలాగే సియంఆర్ఎఫ్ ద్వారా 3.50 కోట్ల ఆర్థిక సహకారం అయింది అని తెలిపారు.సుమారు 8 కోట్ల రూపాయలతో 6 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని తెలిపారు.పరిగి నియోజకవర్గం లో సంక్షేమ పథకాలకు 350 కోట్లు, రుణమాఫీ క్రింద 295 కోట్లు, సిలిండర్ సబ్సిడీ-4.73 కోట్లు, ఉచిత బస్ టికెట్ పరిగి డిపో 33.50 కోట్లు, సన్న వడ్లకు 500 బోనస్ క్రింద 63 లక్షలు, మహాలక్ష్మి - 9 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, మరిన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వానికి మంజూరు కోసం కోరామని తెలిపారు.ఈ విధంగా పరిగి నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని ఒక సంవత్సరకాలం లో ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేశానని తెలిపారు.

## కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించిన ఎనుముల తిరుపతి రెడ్డి








కొడంగల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధిలో గల పాత కొడంగల్ లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి,టీజీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ పాఠశాలలో క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులను ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏ తిరుపతి రెడ్డి, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ గురునాథ్ రెడ్డి, మరియు అదనపు కలెక్టర్ తో కలిసి కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల లో మిస్ చార్జీలు పెంచలేదని గురుకులాలను హాస్టలను విద్యార్థులను పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకులాలలో హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అందులో భాగంగానే కామన్ డైట్ తీసుకొచ్చారని విద్యార్థులు ఎవరు కాళీ కడుపుతో ఉండరాదు అనేది ముఖ్యమంత్రి అభిమతం అని ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు రకరకాల కూరగాయలతో వెజ్ నాన్ వెజ్ వంటకాలు చేసి పెట్టాలని కామన్ డైట్ లో పొందుపరిచారని ఆ విధంగానే వండి విద్యార్థులకు వడ్డిస్తారని విద్యార్థులందరూ ప్రతి రోజూ చక్కగా భోజనాలు చేసి మంచిగా చదువుకోవాలని ఊరికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంచి ఉద్యోగాలు సంపాదించు కోవాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం గురుకుల పాఠశాలలోని వంటగదిని తనిఖీ చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ రాజేష్ రెడ్డి కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఏకో టూరిజం ఏర్పాటు చేస్తాం మంత్రి కొండ సురేఖ

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ఏకో టూరిజం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర అటవి,దేవాదాయ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు.పట్టణ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్క్ ను శనివారం మంత్రి సందర్శించారు.ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.అనంతరం అర్బన్ పార్క్ ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు.వాచ్ టవర్ ఎక్కి ఆహ్లాదకరమైన అటవీ అందాలను వీక్షించారు.అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేసి ఎకో టూరిజం ఏర్పాటు చేస్తామని అన్నారు.అర్బన్ పార్క్ పర్యాటకులకు అధిక సంఖ్యలో వచ్చే విధంగా అన్ని రకాల సౌకర్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ పార్కులో పచ్చని చెట్లు వాచ్ టవర్ గార్డెన్



వంటివి ఏర్పాటు చేయడం వలన పర్యాటకులు సందర్శిస్తూ మంచి వాతావరణాన్ని ఆస్వాదిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సుజాత, మాజీ ఎంపీపీలు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విభిన్న సంస్కృతుల నిలయం

- శ్రీ దత్తగిరి పీఠాధిపతులు భక్తిశ్రద్ధలతో చండీ, దత్త యజ్ఞాలు
- యాగంలో పాల్గొన్న 100 మంది దంపతులు

శాస్త్రోక్తంగా కొనసాగుతున్న యజ్ఞాలు

జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )

భారతదేశం సంస్కృతి సాంప్ర దాయాలకు నిలయమని, ప్రతి ఒక్కరు భారతదేశపు సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. దత్త జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ఆశ్రమంలో 21 గుండములతో శ్రీ దత్త యజ్ఞం, చండి మహా యజ్ఞం రెండవ రోజు కు చేరుకుంది. గణపతి పూజ, పుణ్యాహ వచనం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్ర పూజ, శ్రీ చండీ పారాయణం, మహా మంగళహారతి. యోగినీబలి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పూర్ణాహుతి అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు భారతదేశంలో వేర్వేరుగా ఉన్న అన్ని మతాలు, వర్ణాలు, కులాల, వర్గాల సమిష్టి కలయిక భారత దేశం అని అన్నారు. దేశంలో వివిధ భాషలు, మతాలు, సంగీతం, నృత్యం, ఆహారం, నిర్మాణ కళ, ఆచారాలు, వ్యవహారాలు ఒక్కో ప్రాంతం ఆ ప్రాంతానికి అనుగుణంగా ఎంతో భిన్నంగా ఉంటాయని భారతీయ సంస్కృతి అనేది అనేక సంస్కృతుల సమ్మేళనంగా పిలవబడుతుందన్నారు. యజ్ఞానికి సుమారుగా 100 మంది దంపతులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహా రాష్ట్ర, నుంచి భక్తులు హాజరై శ్రీ



దత్తాత్రేయ స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, విశ్వ మానవ ధర్మ ప్రచారం ప్రధాన కార్యదర్శి శేరి నార్సింగ్ రావు, తిరుమలేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కాగా యజ్ఞానికి జహీరాబాద్ కు చెందిన వేద పండితులు పునీత్ దీక్షితులు, హైదరాబాద్ కు చెందిన పరమేశ్వర శాస్త్రి, చిన్న శంకరంపేట చెందిన శివశక్తి, కుప్పా నగర్ గ్రామానికి చెందిన చెందిన శివశంకర్ స్వామి యజ్ఞానికి సారథ్యం వహించారు. నేడు దత్త జయంతికి ఏర్పాట్లు పూర్తి మార్గశిర పౌర్ణమి ఆదివారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఆశ్రమ ఆవరణంలో భక్తుల రాక కోసం ఇప్పటికే పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. నిత్య పూజలతో పాటు యజ్ఞ పూర్ణాహుతి, దత్తాత్రేయ స్వామి వారి డోలారోహణం, సాయంత్రం దీపోత్సవం, విశ్వ మానవ ధర్మ ప్రచార ఆధ్యాత్మిక ధర్మ సభ భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు రావడానికి నూతన కామన్ డైట్ మెనూ

-జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 14



ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు పెంచిన నూతన కామన్ డైట్ మెనూ శనివారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు అడిషనల్ కలెక్టర్ నగేష్ విద్యార్థులతో మాట్లాడారు ఆశ్రమ పాఠశాలలోని భోజనశాలను పరిశీలించారు పేరెంట్స్ తో మాట్లాడారు అడిషనల్ కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తేవడానికి నూతన కామన్ డైట్ మెనూ ఎంతగానో దోహదపడుతుందన్నారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు మంచి ఆహారం తింటేనే విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు పాఠశాలలో ఉన్న సమస్యలను హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ అడిగి తెలుసుకున్నారు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన పిరమిడ్ ఆకృతిని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ వీక్షించి సంతృప్తి చెందారు ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన విషయంలో సంతృప్తి చెందారు పాఠశాల ఆవరణలో విద్యార్థులతో పేరెంట్స్ తో ఉపాధ్యాయుల బృందంతో కలిసి చెట్లు నాటారు అనంతరం విద్యార్థులతో పోషక మహాశయులతో భోజనం చేశారు బీసీ హాస్టల్లో మండల విద్యాధికారి బాలరాజ్ గిరిజన గురుకులం కళాశాలలో ఎంపీడీవో శ్రీనివాస్ బాలికల సమీకృత హాస్టల్లో ఎంపీ ఓ కలిముల్లా ఎస్సీ హాస్టల్ వెల్మకన్నెలో వ్యవసాయ అధికారి స్వప్న మండల కేంద్రంలోని బాలికల మినీ గురుకులం హాస్టల్లో మినీ గురుకులం అడ్మినిస్ట్రేటివ్ అధికారి గాయత్రి ఎఫ్ఆర్ఓ అర్చన నూతన మెనూ ప్రారంభించారు ఈ కార్యక్రమంలోమండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా ఎమ్మార్వో ఆంజనేయులు బీసీ హాస్టల్ హెచ్ డబ్ల్యు ఓ ప్రణయ్ గిరిజన గురుకులం కళాశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్ ఎం జె పి గురుకులం కళాశాల ప్రిన్సిపల్ హరిబాబు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఎస్ డబ్ల్యూ ఒ లు పోషక మహాశయులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందంవిద్యార్థులు పాల్గొన్నారు

# దత్త యజ్ఞంలో పాల్గొన్న శివశక్తి టీం



జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ ఝరాసంగం మండల్ దత్తగిరి మహారాజా ఆశ్రమం బర్దిపూర్ లో జరుగుతున్న మూడు రోజుల దత్త యజ్ఞంలో పాల్గొన్న శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు వారి కుటుంబం మరియు శివశక్తి జిల్లా మహిళా శక్తి అధ్యక్షురాలు జ్యోతి పండాల్ మరియు కార్యదర్శి అంజలి దత్త యజ్ఞంలో పాల్గొని అప్ప ఆశీర్వాదం తీసుకుని మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దత్త గిరి మహారాజా ఆశ్రమం బర్దిపూర్ లో 21 అగ్ని గుండాలతో అంగరంగ వైభవంగా సుమారు రోజుకి 60 దంపతులు పాల్గొని యజ్ఞాలు నిర్వహించడం జరుగుతున్నది. తదుపరి విశ్వ మానవ ధర్మ ప్రచారంలో వక్తలు పాల్గొని ప్రసంగించడం జరిగుతున్నది. దత్తగిరి మహారాజ్ ఆశ్రమం భక్తులచే కిటకిటలాడినది. ఈ దత్త జయంతి కార్యక్రమానికి మన రాష్ట్రంలో కాకుండా ఇక్కడ రాష్ట్రాల నుంచి దత్త యజ్ఞంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# బర్దిపూర్ ఆశ్రమానికి ప్రత్యేక బస్సులు




జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గంలో ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ జరిగే దత్త జయంతి ఉత్సవాలకు తెలంగాణ రోడ్ల రవాణా శాఖ జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి నుంచి 17 వరకు ఈ బస్సులు నడుస్తాయని మన రాష్ట్రవి కాకుండా ఇతర రాష్ట్ర కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడానికి వస్తారని ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సు సౌకర్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 14

జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ మండల కేంద్రంలోని బాలుర గురుకులం ఆశ్రమ పాఠశాలలో నూతన మెనూ ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా ఆగస్టు నెల నుండి నవంబర్ వరకు నాలుగు నెలల నుండి వేతనాలు రావడం లేదని అదేవిధంగా టైం స్కేలు అమలు చేయాలని అకాడమిక్ ఇన్స్ట్రక్టర్స్ ని సి ఆర్ టి లుగా గుర్తించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ నగేష్ గారికి ఉపాధ్యాయులు అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ సత్య గౌడ్ గేమ్సింగ్ మంజుల రాజేశ్వరి వినోద పిఈటి పోనీల్ కుమార్ ఉన్నారు

## మెనూ ప్రకారం న్యాయమైన భోజనాన్ని అందించాలి

**– మండల తహసిల్దార్ గపార్ మియా**



కొల్చారం (ప్రజాజ్యోతి )

నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల తహసిల్దార్ గఫార్మియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టిన పిల్లలకు అందించే కాస్మోటిక్ చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ చాట్ అమలు, ను శనివారం నాడు రంగంపేట ఎస్సీ హాస్టల్లో మండల తహసిల్దార్ గఫార్మియా, కొల్చారం లోని బీసీ హాస్టల్లో ఎంపీడీవో కృష్ణవేణిలు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు . పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి అంజ య్య తదితరులు ఉన్నారు.

## తునికి లో కృషి విజ్ఞాన కేంద్రం ఏకలవ్య ఫౌండేషన్ ఏర్పాట్లను పరిశీలించిన

**–మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్**





కౌడిపల్లి ప్రజా జ్యోతి, డిసెంబర్-14

మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రం ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శివారులోని గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి రానున్నారని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాల పెండింగ్ బిల్స్ ను క్లియర్ చేయాలి పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ డిమాండ్

మెదక్ ( ప్రజాజ్యోతి )



317 .జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయు లందరికీ న్యాయం చేయాలని మరియు స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయు లందరినీ తిరిగి సొంత జిల్లాలకు వచ్చే విధంగా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొని రావాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. సుంకరి కృష్ణ , సామ్యనాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ . మల్లారెడ్డి అన్నారు. శనివారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ కేజీబీవీ మరియు మోడల్ స్కూల్లో మరియు గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ఇప్పుడే సూపర్ న్యుమరి పోస్టులు సృష్టించి అందరికీ న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సంవత్సరానికి పైగా పెండింగ్లో ఉన్న లక్ష రూపాయలకు పైగా ఉన్న బిల్లుల్లన్నిటిని క్లియర్ చేయాలని వారు కోరారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా వచ్చే బెనిఫిట్స్ అన్నీ కూడా వెంటనే చెల్లించాలని మరియు మెడికల్ సరెండర్ ఇతర బిల్స్ అన్నిటిని కూడా తొందరగా క్లియర్ చేయాలని వారు కోరారు.తెలంగాణ రాష్ట్రంలో గత వారం రోజుల నుండి సమ్మెలో ఉన్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరినీ కూడా ఉద్యోగులుగా గుర్తించి, వారిని రెగ్యులరైజ్ చేయాలని మరియు వారి సమస్యలను వెంటనే పరిష్కరించి విధుల్లోకి హాజరయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. దాదాపుగా 18 సంవత్సరాల నుండి వారు కాంట్రాక్ట్ బేస్ పై పనిచేస్తున్నారని వారి సేవలను గుర్తించి వారికి వెంటనే మినిమం టైం స్కేల్ వర్తింపచేసి సమస్యకు ముగింపు పలకాలని మరియు కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ,మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా సమ్మెలో ఉన్నరాని వారి సమస్యలను పరిష్కరించి విద్యా బోధన సక్రమంగా జరిగే విధంగా చొరువచూపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి మెదక్ మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్ ,చిన్న శంకరంపేట్ పి ఆర్ టి యు ఎస్ మండల అధ్యక్షులు హరిబాబు లు పాల్గొన్నారు.

## అందోల్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆర్డీవో పాండు

**-వంటశాల హైజీనిక్ గా ఉంచటం పట్ల ప్రిన్సిపాల్ సద్గుణ మేరీ గ్రేస్ ను అభినందన ఆర్డీవో**

అందోలు, డిసెంబర్14 (ప్రజాజ్యోతి):



అందోల్ బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆర్డీవో పాండు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించాల్సిన భోజనం మెనూ ప్రకారం అందుతుందో లేదో పరిశీలించారు. వంటలు చేసే వంటశాల తిరిగి ప్రతీదీ క్షుణ్ణంగా పరిశీలించారు. హైజినిక్ ఎలా మెయింటైన్ చేస్తున్నారో పరిశీలించారు. కూరగాయలు కడగడం, కట్ చేయడం, వండడం, ఆయిల్ వాడకం, లాంటి అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆర్డిఓ పాండు వంటలు రుచికరంగా ఉన్నాయన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం బాగుండడం, విద్యార్థులకు రుచికరమైన బోజనం అందించడం, వంటలు వండే ప్రాంతంలో హైజినిక్ మైంటైన్ చేయడం పట్ల ప్రిన్సిపల్ సద్గుణమేరిని ఆర్డీవో పాండు అభినందించారు.

## జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలి

**- గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**
**- విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా మెనూ రూపకల్పన**
**- విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
**- తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లల చదువును ఆపొద్దు**
**- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**

మెదక్ (ప్రజాజ్యోతి )



చదువుతో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తు 8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తరువాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు జరిగిందని మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు.శనివారం, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు భోజనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. అలాగే పాఠశాల/జూనియర్ కళాశాలలోని తరగతి గదులను, పరిసరాలను, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించి, మంచిగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను మైనంపల్లి రోహిత్ రావ్ అభినందించారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గుణాత్మక విద్య నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా విద్యను అభ్యసించాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు.వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని,చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయకూడదని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి శాసనసభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఎస్ఓపీ హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- విద్యార్థిని విద్యార్థు లు చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలి**

**- రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ**

మెదక్ ( ప్రజాజ్యోతి ), డిసెంబర్-14

విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభించినట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ. ఒక ప్రకటన విడుదల చేశారు.శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 21,680 మంది అన్ని ప్రభుత్వ,సంక్షేమ,రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతుంది అన్నారు. డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం విద్యార్థుల నాణ్యమైన పౌష్టికాహారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.. విద్యార్థులకు ప్రభుత్వపరంగా ఉచితంగా యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందించామన్నారు విద్యార్థిని విద్యార్థులు, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.డైట్ చార్జీల గురించి వివరిస్తూ మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే విద్యార్థులకు 950 ఉన్న డైట్ చార్జీలను 1330కి పెంచడం



జరిగిందన్నారు, 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు 1160 ఉన్న డైట్ చార్జీలను 1540కి పెంపు చేయడం జరిగింది అన్నారు ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు చదువుకునే విద్యార్థులకు 1500 రూపాయలు ఉన్న డైట్ చార్జీ ఇప్పుడు 2,100 పెంచడం జరిగిందన్నారు, కాస్మోటిక్ ఛార్జీల గురించి వివరిస్తూ 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 11 సంవత్సరాల బాలికలకు 55 నుండి 175 రూపాయలు పెంపుదల చేసినట్లు వివరించారు, మూడో తరగతి నుండి ఏడవ తరగతి చదువుకునే బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి 150 రూపాయ లకు పెంచడం జరిగిం దన్నారు, ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి చదువుకునే 11 సంవత్సరాలు దాటిన బాలురకు హెయిర్ కటింగ్ చార్జీలు 62 రూపాయల నుండి 200 రూపాయలు పెంచడం జరిగిందన్నారు . కాస్మోటిక్ డైట్ చార్జీల పెంపుతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం, కనపడిందని వివరించారు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా పరిశు భ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం






**- పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం 40 శాతం మెస్**

**- 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచాం**

**- గురుకుల,వసతి గృహాల్లోని పిల్లలకు పుస్తకాలు,దుస్తులు ప్రారంభం రోజే అందించాం**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తథ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ మండల పరిధి నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,డిఆర్డిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.ముందుగా కిచెన్ షెడ్,వంట పాత్రలను,స్టోర్ రూమ్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం జ్యోతి ప్రజ్వల గావించి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అనేక సౌకర్యాలు కల్పించి విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్నామని చదువుతోపాటు క్రీడల్లో క్రియాశీలంగా పాల్గొనాలని ఇందుకోసం సకల సౌకర్యాలు కల్పిస్తు న్నామని వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా కన్నుల పండుగల ప్రారంభించుకున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ ఛార్జిలతో పాటు 200 శాతం కాస్మోటిక్ ఛార్జిలను పెంచడం జరిగిందని స్పష్టం చేసారు.80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈరోజు ఈ కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగుతుందని ఇదే డైట్ మెనూ స్ఫూర్తిగా తీసుకొని పగడ్బందీగా అమలుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల.అధ్యాపకులు సంబంధిత సిబ్బంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా మాధవనంద సరస్వతి స్వామి జయంతి



కొల్చారం (ప్రజాజ్యోతి )

శ్రీ శ్రీ శ్రీ మదనానంద సరస్వతి స్వామి రంగంపేట ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాడు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి జయంతి శ్రీ శ్రీ దత్తగురు జయంతిని పురస్కరించుకొని పాదపూజ నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేస్తూ అఖండ భజనలు చేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామివారు అనుగ్రహ భాషనం చేసి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తులు శిష్య బృందం పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం,వెల్నెస్ సెంటర్ ఏర్పాటు

**- ఎమ్మెల్యేకు పిఆర్టియు శాఖ వినతి**



మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా కేంద్రంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని అన్ని అవకాశాలు ఉన్న జిల్లా కేంద్రంలో ఈ సంవత్సరమైనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు జర్నలిస్టులకు ఈ హెచ్ ఎస్ కు ఉపయోగపడే వెల్నెస్ సెంటర్ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని మెదక్ శాసనసభ సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు.జిల్లా కేంద్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని త్వరలోనే కేంద్రాలు ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని జిల్లా శాఖకు తెలియజేశారు. శాసనసభ్యులు కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు ఎల్.మల్లారెడ్డి జిల్లా బాధ్యులు తాళ్ల శ్రీనివాస్, రాఘవేంద్ర చారి, మండల అధ్యక్షులు వీరేశం, చంద్రశేఖర్, నాగరాజు రమేష్ లు ఉన్నారు.

## లోక్ అదాలత్ లో 521 కేసులు పరిష్కారం

చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలో కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ లో 521 కేసులు పరిష్కారం అయ్యాయని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జ్ సాంబశివరావు పేర్కొన్నారు. ఈ కేసుల జరిమానాలు 8 లక్షల 23 వేల 300 రూపాయలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి సాంబశివరావు మాట్లాడుతూ...కోర్టులలో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని త్వరితగతిన పరిష్కరించి న్యాయం అందించడానికి సమాజంలో శాంతి భద్రతలను పెంపొందించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.కేసుల విషయంలో రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్డెంట్ మైపాల్, సూపర్డెంట్ కృష్ణవేణి, బార అసోసియేషన్ కార్యదర్శి సత్యా నందం, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కుమార్, అడ్వకేట్ మల్లేష్ గౌడ్, ఆనంద్ ప్రవీణ్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 32 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షలు...



- రెండు నెలలు ప్రతిరోజు స్వాములకు అన్నదాన దీక్ష..
- ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..
- అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..

రామాయంపేట డిసెంబర్ 14.

రామాయంపేట పట్టణంలో గత 32 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి దీక్షలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని రామయంపేట పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి తెలిపారు. శనివారం నాడు అయ్యప్ప సేవా సమితి రామాయంపేట వారి ఆధ్వర్యంలో మహేశ్వర్ రెడ్డి నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యేకు మహేశ్వర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు నెలలుగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన దీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మర్కు నగేష్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున దీక్షలు నిర్వహించడానికి అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములకు దీక్షలు ఇచ్చి దీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాత్ రావు. టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్. రమేష్ రెడ్డి.ఎనిశెట్టి అశోక్ గుప్తా.వెంకు గారి శ్రీధర్ రెడ్డి. మామిడి సిద్ద రాములు. దాకి స్వామి. జహీర్ ఖాన్. యుగంధర్. అల్లాడి వెంకటి. చింతల స్వామి. అయ్యప్ప స్వాములు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో లక్ష దీపోత్సవం



కాప్రా జవహర్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి)

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో 15వ తేదీ ఆదివారం సాయంత్రం లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మార్గశిర మాసం శ్రీ శ్రీ విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసమని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామికి శ్రేష్ఠమైన రోజు పౌర్ణమి శుభసూచకముగా అన్ని కలిసి వచ్చిన శుభదినముగా గుర్తించి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో ఈ యొక్క లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భక్తులందరూ వచ్చి లక్ష దీపోత్సవం లో పాల్గొని కోరిన కోరికలు నెరవేర్చే శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు పొందాలని భక్తులను కోరుతున్నాము అని అన్నారు. గుడి నిర్వాహకులు నూనె, వత్తులు, కంచులు ఇస్తారని భక్తులు నూనె కంచులు వత్తులు తీసుకుని వచ్చి కూడా లక్ష దీపోత్సవంలో పాల్గొనవచ్చని తెలిపారు. అయ్యప్పలకు భోజనశాలలో టైల్స్ ఇచ్చిన దాతను ఘనంగా సత్కరించారు, శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఏ రూపముగా సహాయ, సహకారాలు అందించిన వారిని కమిటీ గుర్తిస్తుందని అన్నారు. దీపోత్సవం అనంతరం అల్పాహారం ఉంటుందని తెలిపారు.

## రైతులు పండించిన పంటను దళారీలు లేకుండా ప్రభుత్వమే గిట్టుబాటు ధరను అందించాలి



- కేంద్ర ప్రభుత్వ మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసిన మున్నూరు కాపు మహిళా మ్యాక్స్ బృందం...

కూకట్ పల్లి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :

రైతన్నలు పండించిన పంటలను దళారీలు లేకుండా ప్రభుత్వమే గిట్టుబాటు ధరను అందించి రైతులకు న్యాయం చేయాలని మున్నూరు కాపు మహిళా మ్యాక్స్ బృందం డిమాండ్ చేశారు.శుక్రవారం న్యూఢిల్లీలో రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి నేరుగా వినియోగదారులకు నిత్యావసర వస్తువులు అందేటట్లు మరియు వ్యవసాయ ఉత్పత్తులకు వాల్యూ ఆడిసన్ చేసి స్వయం ఉపాధి పొందేటట్లు, సొసైటీ లను ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం లోని పలువురు మంత్రులను బండి సంజయ్, సహాయ హోమ్ శాఖ గిరి రాజ్ చౌహాన్ జాఉలి శాఖ మంత్రి వద్ది రాజు రవి చంద్ర లను మున్నూరు కాపు మహిళా పరిస్పర సహాయ సహకార సొసైటీ ( మున్నూరు కాపు మహిళా మాక్స్ ) ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మాట్లాడుతూ రైతులు అరుగాలం ఎండననక, వాననన‌క పకృతి వైపరీత్యాలని తట్టుకొని పంటల పండిస్తే గిట్టుబాటు ధర రాక మధ్య దళరిలా చేతిలో మోసపోతున్నారు అని అన్నారు. వారికి ప్రభుత్వం మే మధ్య దళరిలా చేతిలో మోసపోకుండా ప్రత్యన్మాయా వ్యవస్థలను ప్రోచాహించాలని అన్నారు. మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ ద్వారా రైతుల పంటలను గిట్టుబాటు ధర ఇచ్చి కొని నేరుగా వినియోగదారులకు నిత్యావసర వస్తువులు అందిస్తూ అటు రైతులకు ఇటు వినియోగదారులకు కల్తీ లేని వస్తువులు అందించాలనే లక్ష్యం తో ఏర్పడింది అని, వారు చెపుతు రైతులను ప్రత్యమ్నాయ వ్యాపారల వైపు మల్లించే విదంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహిళా మాక్స్ చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్, ఉప్పు రవీందర్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, పెండల సంపత్ పటేల్, పర్వత సతీష్ పటేల్, చిందం మహేందర్ పటేల్, మీడివెల్లి సంపత్ పటేల్, మట్టి బాలరాజు పటేల్ తో పాటు సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవాలకు పూర్వ విద్యార్థుల సన్నాహక సదస్సు



చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలో 1955 వ సంవత్సరంలో ప్రారంభమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాబోయే 2025వ సంవత్సరానికి 70 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా చదివిన బడి పై మమకారంతో పూర్వ విద్యార్థులు సర్వోత్సవ వేడుకలు చేయడానికి సిద్ధమయ్యారు. చేవెళ్ల పాఠశాలలో చదివిన నాటి పూర్వ విద్యార్థులు రాజకీయ ఉద్యోగ ఉపాధి రంగాల్లో స్థిరపడ్డారు. చదువు నేర్పి బాల్యం గడిపిన పాఠశాలలో నాటి నుంచి ఆ స్కూల్లో ఏదో ఒక సంవత్సరం చదివిన విద్యార్థులందరిని కలుపుకొని పాఠశాల స్వర్ణోత్సవాలు జరపాలని నిర్ణయించారు. పూర్వ విద్యార్థులకు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం చర్చ వేదిక ఏర్పాటు చేశారు. త్వరలో జరగనున్న పాఠశాల స్వర్ణోత్సవ కార్యక్రమాలలో భాగంగా సన్నాహక సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. సర్వోత్సవాలు ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తామని జనవరి నెల రెండో శనివారం పూర్వ విద్యార్థులందరూ సమావేశంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సు



ముషీరాబాద్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :

అంతర్జాతీయ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్ ఇటీవల నగరంలో నిర్వహించిన మొదటి ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సు విజయవంతం అయినట్లు ఫినోమ్ సహ వ్యవస్థాపకుడు, ప్రెసిడెంట్, సీఓఓ హరి బాయిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 500 మంది సీనియర్ హెచ్ ఆర్ నిపుణులు, సిఎక్స్ఓలు, సిహెచ్ఆర్ఓలను ఏక తాటిపైకి తీసుకొచ్చిన ఈ కార్య క్రమం మేధస్సు, ఆటోమేషన్, అనుభవం ద్వారా ప్రతిభావంతులను పొందడం, భవిష్యత్తును పునర్నిర్వచించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ఫినోమ్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు మహే బాయిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సదస్సును ప్రారంభించి భారత దేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో ఏఐ, ఆటోమేషన్ కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారని తెలిపారు.

# కూకట్ పల్లి లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవం...

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం...
- కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు నిరుపేదల పక్షపాతి...
- పట్నం సునీత మహేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి...

**కూకట్ పల్లి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా కూకట్ పల్లి లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవం ముగింపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు కార్యకర్తల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి మూసాపేట లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా, అవినీతికి పాల్పడినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అందరూ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కూకట్ పల్లి లో స్థానిక నాయకత్వం బలంగా ఉందని అందరూ సహకరించాలని సూచించారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. సీఎం రేవంత్ అమలు చేసిన రైతు రుణమాఫీ తో పాటు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియచెప్పడంలో కొంత వెనుకబడ్డామని ఇకనుంచి అలా జరగదని ప్రతి కార్యక్రమాన్ని ప్రతిగడపకు తీసుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వీటిని త్వరలోనే కేటాయిస్తామన్నారు. రానున్న కార్పొరేషన్ పంచాయతీ ఎన్నికల్లో తాము ఘన విజయం సాధించబోతున్నామని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు రాహుల్ గాంధీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, బ్లాక్ అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి...

- వాసన్ ఐ కేర్ మేనేజర్ నరేష్...

**శేరిలింగంపల్లి డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**




శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో మేనేజర్ నరేష్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వాసన ఐ కేర్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్, ప్రసాద్ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు.

# పోయిన ఫోన్ ను బాధితురాలికి అప్పగించిన బాలానగర్ పోలీసులు..

**బాలానగర్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**



శుక్రవారం అమీర్పేట్ నుండి బాలానగర్ కి రాపిడో ఆటోలో ప్రయాణించిన మహిళా తన మోటారోళ్ల ఏడ్జ్ 50 ఫోన్ ని తెలియకుండా ఆటోలో మర్చిపోయింది. తర్వాత గమనించిన బాధిత మహిళా మీనా వెంటనే బాలానగర్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు పై స్పందించిన క్రైమ్ పోలీసులు ఆనంద్ అతని బృందం రాపిడో కాల్ సెంటర్ సహకారంతో ఓ గంట వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించిన ఆటో ను గుర్తించి బాధిత మహిళాకు తన మొబైల్ ని బాలానగర్ పోలీసులు అప్పగించారు. కొద్ది గంటల వ్యవధిలోనే మొబైల్‌ను తిరిగి అందించడంపై ఆ మహిళతో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణ ను సీఐ నర్సింహా రాజు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐఎంఈఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని, భాదితులు పోలీస్ స్టేషన్ కి రాలేకపోయే పరిస్థితిలో ఉంటే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

# సరూర్ నగర్ ఇండోర్ స్టేడయం కబడ్డీ పోటీలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



ఈనెల 23 న సోమవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడయం లో జరిగే కబడ్డీ పోటీలు రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యం లో జూనియర్ బాలురు మరియు బాలిక ల కు రంగా రెడ్డి జిల్లా జట్ల కు ఎంపిక నిర్వహించ బడునని రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం రవి కుమార్ మరియు కార్యదర్శి సుధాకర్ రెడ్డి చంద్రమోహన్ రాజు రంగారెడ్డి జిల్లా కబడ్డీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోపాల్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపినారు బాలికల జట్టుకు ఎంపిక అయిన క్రీడాకారిణులు ఈనెల 23 నుండి 25 వరకు మేడ్చల్ జిల్లా యందు జరుగు అంతర్ జిల్లా పోటీలలో రంగారెడ్డి జిల్లా తరుపున పాల్గొంటారు మరియు జిల్లా జట్టుకు ఎంపిక కాబడిన బాలురు ఈనెల 27 నుండి 30వరకు జనగాం జిల్లాయందునిర్వహించబడు 50 వ జూనియర్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో రంగారెడ్డి జిల్లా తరుపున పాల్గొంటారు కావున ఇట్టి రంగారెడ్డి జిల్లా బాలురు మరియు బాలికలు కబడ్డీ జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనాల్సిందిగా కొరనైనది వారికి కావాల్సిన అర్హత బాలురు 70కేజీ ల లోపు మరియు బాలికలు 65 కేజీ ల లోపు వయసు:-2005 జనవరి తరువాత పుట్టిన వారు అయి ఉండాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు వారి యొక్క ఆధార్ కార్డ్ తీసికురాగలరు ఇతర వివరాలకు చంద్రమోహన్ ,7661992581. రాజు,9000038272 వారి చేరవాణి నెంబర్లకు సంప్రదించగలరని తెలియజేశారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి... ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-చేగూర్ లో ఎస్ కే కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**నందిగామ, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):**

యువత స్వయం ఉపాధితో సొంతంగా తమ కాళ్ళపై నిలబడి ఆర్థిక రంగంలో ఎదిగి, ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబాభివృద్ధి తద్వారా సమాజ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈరోజు నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఎస్ కే కిచెన్ రెస్టారెంట్ ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కిచెన్ రెస్టారెంట్ యజమాని ఎలికట్ట శివకుమార్ సాదరంగా ఆహ్వానించి ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెస్టారెంట్ నిర్వాహకుడు ఎలికట్ట శివకుమార్ కు వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చేగూరు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి




చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):

కూర్చున్న చోటే గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం ఆలూరు కు అనుబంధ గ్రామమైన వెంకన్న గూడ గ్రామానికి చెందిన దన్నారం బుచ్చయ్య తండ్రి రామయ్య వయసు 55 సంవత్సరాలు 13వ తేదీన వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లి తిరిగి రాలేదని చుట్టుపక్కల వారిని అడగగా వారు వికారాబాద్ వెళ్లి తిరిగి అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు చేవెళ్లకు వచ్చినట్టుగా తెలిసిందని తెలిపారు. 14వ తేదీ ఉదయం 11:45 నిమిషాలకు చేవెళ్ల బస్టాండ్ లో కుర్చీ మీద కూర్చుని అక్కడికక్కడే గుండెపోటుతో మరణించినట్లుగా తెలిపారు. ఇట్టి విషయం మీద మృతుని కొడుకు దన్నారం నరేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భూ పోరాట గడ్డపై ఘనంగా ముత్యాల జన్మదిన వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి)

నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించే ఆ ప్రజా నాయకుడు తన జన్మదిన వేడుకలను సైతం నిరుపేదల మధ్యలోనే జరుపుకున్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, నిరుపేదలు ఘనంగా జరుపుకున్నారు.నిరుపేదలు తమ సొంతింటి కలసాకారం చేసుకోవడానికి అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ లో భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకుని భూ పోరాటంలో పాల్గొంటున్న విషయం విధితమే. ఈ క్రమంలో కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి తన జన్మదిన వేడుకలను నిరుపేదల మధ్యలోనే జరుపుకోవాలని నిర్ణయించుకొని గుడిసెలు వేసుకున్న ప్రదేశంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలు, సిపిఐ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూ పోరాటంలో ముఖ్య భూమిక పోషిస్తున్న కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి ముత్యాల యాదిరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సమర్థవంతమైన నాయకుడు చల్లగా ఉంటే ఆయన నీడలో ఎంతోమంది పేద ప్రజలు సేద తీరుతారని ఆ కోవకు చెందిన వారే ముత్యాల యాదిరెడ్డి అన్నారు.నిరుపేదలు పార్టీ శ్రేణుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,ఏఐటీయుసి నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్,చిత్రా శేఖర్, వేషాల నరసింహ,సైదులు ముదిరాజ్,దాసరి ప్రసాద్,నిరంజన్, కేతరాజు నరసింహ, దాసరి నారాయణ,మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ,సుభద్ర,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండ ఎర్ర జెండా ఎర్ర జెండా కోసం కార్మికులు సైనికులుగా పని చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ

చేవెళ్ల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):



కార్మికులకు అండగా వారి హక్కుల కోసం ఎర్రజెండా ఎల్లవేళలా పోరాడుతుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని అనెక్స్ గ్లాస్ కంపెనీలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శివయ్య అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులపై కార్మికులపై దాడులు పెరిగాయి అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థకు కొమ్ము కాస్తూ పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశారని తెలిపారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైతులు కార్మికులు కర్షకులు పార్టీ వారోత్సవాలను ఘనంగా వాడవాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే కంపెనీలో పార్టీ సభ్యత్వ కార్డులను కార్మికులకు అందజేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్లాస్ కంపెనీలో నెలకొన్న సమస్యలపై అతి తొందరలో మేనేజ్మెంట్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, శ్రీను, పురుషోత్తం, ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, ప్రశాంత్, గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి లో 41 రోజులు హనుమాన్ మాల దీక్ష అనంతరం ఇరుముడి పూజ కార్యక్రమం

- మద్దిమడుగు హనుమంతుని ఆలయానికి బయలుదేరిన యెన్కెపల్లి హనుమాన్ మాల దీక్ష స్వాములు

మొయినాబాద్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో పెద్ద ఎత్తు హనుమంతుని దీక్షపరులు శనివారం ఘనంగా ఇరుముడి కార్యక్రమం జరుపుకున్నారు. దీంతో గ్రామం మొత్తం హనుమంతుని నమస్కరణతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అని మారు మ్రోగింది. జైశ్రీరామ్ పేరు చెపితేనే భక్తి భావం ఉప్పొంగిపోర్లుతుంది. పూజా కార్యక్రమం ఎల్లని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఇరుముడి పూజా కార్యక్రమం జరిగింది. ఇరుముడి పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు తీసుకున్నారు. యెన్కెపల్లి సన్నిధానం గురు స్వామి కుమ్మరి కృష్ణ గురుస్వామి. ఎల్లని రమేష్ గురుస్వామి. అనంత్ రెడ్డి గురుస్వామి. అల్లం శేఖర్ గౌడ్ గురు స్వామి. జెల్లెల్ల శ్రీశైలం గురు స్వామి. మంగలి వెంకటేష్ గురుస్వామి. పరమేష్ యాదవ్ స్వామి.కుమ్మరి వెంకటేష్ స్వామి.మహిపాల్ యాదవ్ స్వామి.లడ్డు శ్రీశైలం యాదవ్ స్వామి. లడ్డు సాయి స్వామి.నరేష్ స్వామి.అభి స్వామి.

## బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఎదగాలి

- పిఆర్ అండ్ ఆర్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్
- బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో నూతన కామన్ డైట్ మెను ప్రారంభం
- పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాలి
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్లు

యాచారం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):



సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం యాచారంలోని నెక్సస్ కళాశాలలోని ఎంజెపిటి బీసీ డబ్ల్యూఆర్ఎస్ బాలికల వసతి గృహాన్ని పిఆర్ అండ్ ఆర్డి ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక అధికారులతో కలిసి నూతన కామన్ డైట్ మెనును ప్రారంభించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం 40 శాతం మెస్ చార్జీలను పెంచిందన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రభుత్వం కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందన్నారు. వసతిగృహంలోని పరిసరాలతో పాటు తరగతి గదులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యాన్ని సాధించే దిశగా కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్లు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సిఐ నరసింహారావు ,ఎంపీవో శ్రీలత, ప్రిన్సిపల్ సోని కుమారి, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ సుభాష్, అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ కె. వెంకట రెడ్డి
- తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్లో ఇన్వెస్టిట్యూర్ సెరోమనీ, రైడ్ టూ సేఫ్టీ వర్క్షాప్.
- ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకట రెడ్డి, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ హనుమాన్ గౌడ్
- ట్రాక్స్ సొసైటీ రోడ్ సేఫ్టీ ఎన్జీఓ సహకారంతో విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్ల అందజేత




శామీర్‌పేట,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)

తమ తల్లిదండ్రులను, ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ కె. వెంకట రెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ లోని శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్లో జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెరోమనీ, రైడ్ టూ సేఫ్టీ వర్క్షాప్ కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు వ్యాయామం, యోగా అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని అన్నారు. పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం తమ తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించగలిగినప్పుడు విద్యార్థుల బాధ్యత ఏంటో తెలిసి వస్తుందన్నారు. సెల్ ఫోన్లతో సమయాన్ని వృధా చేయకుండా విలువైన సమయాన్ని చదువు కోసం కేటాయించాలని సూచించారు. ఆసక్తిగా చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో రాణించగలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్స్ రోడ్ సేఫ్టీ ఎన్జీఓ సహకారంతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు హెల్మెట్లను అందజేశారు. హెల్మెట్లు ధరించిన విద్యార్థులు తల్లిదండ్రులతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. వాహనదారులు రోడ్డుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట రెడ్డి, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ హనుమాన్ గౌడ్, పాఠశాల కరెస్పాండెంట్ జి.హనుమంత రెడ్డి, ట్రాక్స్ సొసైటీ రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్ బి. జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వంశీ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు జి.సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్దెమర్రిలో భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు

శామీర్ పేట్,డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి)

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని శక్తి సాయి సదనాలై షిరిడి సాయి ద్వారకామయి ధ్యాన మందిర్ లో శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు సాయిబాబా మందిర ఆలయ వ్యవస్థాపకులు పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రీ దత్త జయంతి సందర్భంగా సద్గురు శ్రీ సాయి రాజు బాబా మందిరంలో సాయిబాబా, శివాలయం, దత్తాత్రేయ స్వామి, విగ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సరస్వతి దేవి దుర్గామాత, శ్రీ లక్ష్మీదేవి అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి, నవగ్రహాలకు,బాబా స్వయంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు బాబా సందేశం ఇస్తూ సంకల్పం ఉంటే భగవంతుని అనుగ్రహం కచ్చితంగా ప్రాప్తిస్తుందని వివరించారు. గురువు ఆశీస్సులతో భగవంతుని దర్శనమవుతుందని బాబా సందేశం ఇచ్చారు. యాప్రాల్ కు చెందిన శ్యారావు భజన మండలి ఆధ్వర్యంలో సాయిబాబా, దత్తాత్రేయ స్వామి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా బాబా భక్తులను అనుగ్రహించి ఆశీర్వదించారు.



భక్తులు మృత్యుంజయ మంత్రాన్ని జపించాలి

భక్తులు ఉదయాన్నే మృత్యుంజయ మంత్రాన్ని జపించాలని పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా తెలిపారు. ఈ మంత్రాన్ని జపించడం వల్ల, దైవ ప్రకంపనలు మొదలై, మనలను ఆవరించి ఉన్న దుష్టశక్తులను తరిమికొడతాయని బాబా తెలిపారు. తద్వారా మంత్రాన్ని పఠించిన వారికి ఓ శక్తివంతమైన రక్షణ కవచం ఏర్పడుతుందన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు, దురదృష్టాల నుంచి బయటపడేందుకు, మహా మృత్యుంజయ మంత్రాన్ని పఠిస్తుంటారన్నారు. ఈ మంత్రానికి సర్వరోగాలను తగ్గించే శక్తి ఉందని బాబా భక్తులకు వివరించారు. ఈ దత్త జయంతి వేడుకల్లో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని యజ్ఞశాలను ప్రారంభించారు. అంతకుముందు సాయి బాబా ఆలయంలో బాబాను దర్శనం చేసుకున్న మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థమై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దత్త జయంతి వేడుకల్లో బాబా పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ బాబాతో పాటు ఆయన శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

# దత్తత్రి మందిరంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

కల్హేర్ 14 డిసెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలో నీ మండలం కేంద్రంలో కల్హేర్ లో శనివారం దత్త మందిరంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక భజనలు. కీర్తనలతో మరాఠీ ఆటపాటలతో భక్తులు భక్తి పారవశ్యంతో. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గంగారెడ్డి, కిషన్ రావు, హన్మంతు రెడ్డి మహారాజ్, బోయిని సాయిలు.రమేష్ గౌడ్ నాగరాజ్, రాజేశ్వర్ గౌడ్ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం.



(ప్రజా జ్యోతి డిసెంబర్14/తలకొండపల్లి)

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం కమనీయంగా జరిగింది. వేద పండితులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, నరసింహాచార్యుల వేదమంత్రాలతో ఆలయ చైర్మన్ పవన్ కుమార్ రెడ్డి చరణ్య, భాస్కర్ రెడ్డి ప్రత్యూష, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి జ్యోష్ణ దంపతులు కళ్యాణంలో కూర్చుని తలంబ్రాలతో కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లెల్ల ప్రేమలత మురళీధర్ రెడ్డి,జిల్లెల్ల అమృత దామోదర్ రెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ యట గీతా నర్సింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ కాకి అమృత, డైరెక్టర్ స్వామి గౌడ్, జంగయ్య, యాదయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, కుమార్, కృష్ణారెడ్డి, కాకి కృష్ణహరి మోహన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, శివ. ప్రవీణ్, వెంకటేష్, కాకి వినోద్, శ్రీశైలం, యాదయ్య, ఆలయ ఈవో స్నేహలత, సిబ్బంది చంద్రయ్య, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్, డిసెంబర్ 14ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలివేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్గశిర మాసం చతుర్దశి శనివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 12 మంది కుటుంబాలతో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయని సత్యనారాయణ కథా విన్నా, పూజించిన విశేష ఫలితం ఉంటుందని, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందని భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు. ప్రతి శనివారం భక్తులకు బాలాజీ అన్నదాన సత్రంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త సభ్యులు గాడి సురేందర్, అర్చకులు జయంత్, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య, వసతులతో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

- జిఏడి ప్రిన్సిపల్ సెక్రెటరీ మహేష్ దత్ ఎక్క
- సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో కామన్ మెనూ డైట్ ప్రారంభం

యాచారం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం 40 శాతం మెస్ చార్జీలను పెంచడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం యాచారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల (శంషాబాద్)లో జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్క ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కామన్ డైట్ మెనూను ఆవిష్కరించారు. అనంతరం కళాశాలలోని చిత్రకళా ప్రదర్శనను, గణితము, విజ్ఞాన, భాషా విభాగాల నమూనాలను, వంటగది, భోజనశాలను, మెనుచార్ట్, మరుగు దొడ్డు పరిశీలించారు. విద్యార్థులతో కలసి సహపంక్తి- భోజనం చేసి విద్యార్థుల క్రమశిక్షణను పరిశీలించి వారితో సంభాషించి సంతృప్తి చెందారు. అనంతరం ఆయన మాట్లాడారు. మంచి విద్య, మెరుగైన వసతితో పాటు భావితరాలు ఆరోగ్యంగా ఉన్నతంగా ఎదగడమే ప్రభుత్వ ఆలోచన విధానం అన్నారు. విద్యార్థులు మెరుగైన విద్యా వసతుల్ని




అందిపుచ్చుకొని వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నతంగా చదువుకొని ఉన్నత స్థానాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసిల్దారు అయ్యప్ప, పేరెంట్ కమిటీ చైర్మెన్ సుధాకర్, ప్రిన్సిపల్ నరేందర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్ నాయక్, సీనియర్ ఫ్యాకల్టీ కె.యాదయ్య, సి.నరేందర్, పి.నాగేశ్వరావ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలి

- గ్రామపంచాయతీ ఇడబ్ల్యూయు, సిఐటియు నాయకులు
- పిఆర్ అండ్ ఆర్డి ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ కు వినతి
- కార్మికులను క్రమబద్ధీకరించి వేతనాలు పెంచాలి

యాచారం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఆ నాయకులు యాచారంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తున్నారని వారి శ్రమకు అనుగుణంగా కార్మికులను క్రమ బద్ధీకరించి వేతనాలు పెంచాలన్నారు. జీవో 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను చెల్లించాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లింపు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పన, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్య



కల్పనతోపాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలతో పాటు డిసెంబర్ 20 తర్వాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, ఎస్ చందు నాయక్, గ్రామపంచాయతీ కార్మికులు యూనియన్ నాయకులు బి శంకరయ్య, శరణం, ప్రవీణ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 14

ఆలయ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాభివృద్ధికి భూ విరాళాలు హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం బిజినపల్లి మండల పరిధిలోని షాయిన్పల్లి గ్రామంలో అంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూచుకుళ్ల వంశానికి చెందిన రేఖా రెడ్డి మరియు రఘునాథ్ రెడ్డి లు ఆలయ నిర్మాణానికి భూమిని దానం చేయడమే కాకుండా లక్ష రూపాయల



విలువైన వస్తువులను అందించడం అభినందనీయమన్నారు.ఆలయ భూములు కబ్జాకు గురికాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోని హద్దులు నిర్మించాలన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత గుడి, బడి, రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నానని సంవత్సర కాలంగా తాను రాజకీయాలలో ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు అనే తెలిపారు.ఎవరు అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ధాతర సహకారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్వరలో జరిగే బొడ్రాయి పండుగకు తప్పనిసరిగా హాజరవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ దాతలు రేఖా రెడ్డి రఘునాథరెడ్డి, భారతి, అవంతి, శంకర్తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామి అభిషేక పూజలు



నాగర్ కర్నూల్, డిసెంబర్ 14 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకంగా తీల తైల అభిషేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గర్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శనం చేయడం ఎంతో పుణ్యం ఫలితం అని భక్తుల శని గ్రహ రీత్యా,జన్మ రీత్యా, గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి,శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వుల నూనె జిల్లెడు పూలు జమ్మిజిల్లేడు ఆకులతో పూజించాలన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, అర్చకులుగర్వ మఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఆర్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి



అడ్డాకుల. డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి సత్యనారాయణ రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా తీసు కోవాలని క్రీడాకారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, నాయకులు భీమ్ రెడ్డి, శ్రీరాములు, వాకిటి నాగరాజు, బాలకృష్ణ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, గంగుల రాజశేఖర్ రెడ్డి, బంగ్లా రాములు, డి. విజయ్ కుమార్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, వెంకటేష్ సాగర్, ఆనంద్, శేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, మహేందర్, డి. శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, కుమ్మరి రాములు, టి. కృష్ణ యాదవ్, కావలి కృష్ణయ్య, వెంకటేష్, శ్రీధర్ యాదవ్, రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యం, విద్యాభివృద్ధి,మంచి భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):

విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ,వారికి మంచి ఆరోగ్యం,భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సమీకృత బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా పాల్గొని,జ్యోతి ప్రజ్వలన చేసి,ఎస్ఓపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళిక ద్వారా విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ,వారి ఆరోగ్యం కోసం ప్రతి విద్యార్థికి నెల డైట్ ఖర్చును1100 రూపాయల నుంచి1540 రూపాయలకు పెంచినట్లు తెలిపారు.ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వెనకబడి ఉన్న వర్గాలకు పౌష్టికాహారం అందించి,వారు మంచి విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును మెరుగుపర్చుకుంటారని అన్నారు.విద్యార్థులు డాక్టర్, ఐఏఎస్,ఐపీఎస్ కావాలంటే ప్రతి రోజూ పాఠశాలకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం అటెండెన్స్‌తో కష్టపడి చదువుకోవాలని అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు,ఇటీవలే 12.60 లక్షల వ్యయంతో మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు.విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు. సాయంత్రం10వ,తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని,తల్లిదండ్రులు చదువు ఎంత ముఖ్యం అనే విషయాన్ని గుర్తించి,తమ పిల్లలను పాఠశాలలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,



తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల తర్వాత విద్యార్థి డైట్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు బలంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం అవసరమని అన్నారు. విత్తనం కష్టాలను ఎదుర్కొని బలంగా చెట్టు ఎదిగినట్లుగా, మీరు కూడా కష్టాలను తట్టుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం, ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశంతో ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే మంచి ఆహారం తీసుకుంటూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలలోకి చేరి, మంచి ఆఫీసర్లుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి స్పెషల్ మెనూలోని చికెన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏడి మైన్స్ బి.వి రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి సరోజా, వార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ను పరిశీలించిన ఎమ్మెల్యే



వనపర్తి టౌన్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ డంపింగ్ యార్డ్, సమీపంలోని 10వ వార్ద్ స్మశాన వాటికను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లోని సమస్యలను స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటికకు సరిపడా స్థలం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త స్మశాన వాటికకు స్థలం సేకరించాలని, దానికి తగిన సర్వే నిర్వహించాలని వనపర్తి ఎమ్మార్వో కు ఆదేశాలను జారీ చేశారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న బోరుకు మోటర్ బిగించి నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సింగల్ ఇండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

– ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబరు 14 (ప్రజా జ్యోతి):

వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నమూనా (మోడల్ ఇంటి) నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని. ఇంటి ఇంటి నిర్మాణాలకు సంబంధించిన జాబితాను గ్రామాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల మధ్యనే తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలోని నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అర్హులైన వారిని గుర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల



చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై శ్రద్ధ వహించాలి

–జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్





నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 14

కేజీబీవీ విద్యార్థినుల భద్రత,ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.శనివారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులకు పెడుతున్న భోజన సరుకులు, కూరగాయలు, శుభ్రతను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు టాయిలెట్లు వంటశాలలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని, విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఇటీవలే ప్రభుత్వం నుంచి వచ్చిన బ్లాంకెట్లను అంద జేశారు. ఆయన వెంట కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి, బిజినపల్లి తహసీల్దార్ రాములు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలు తారాభాయి ఆకస్మిక మృతి..

– పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబరు 14 (ప్రజా జ్యోతి):

వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాభాయ్ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం పట్టణంలోని వారి నివాసంలో ఆమె పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు ఉపాధ్యాయులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం జిల్లా మహాసభలకు తరలిన కమ్యూనిస్టులు



**కల్వకుర్తి డిసెంబర్ 14( ప్రజా జ్యోతి):**

అచ్చంపేట పట్టణంలో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలకు శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయం బయలుదేరిన వాహనాలకు సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు ఏపీ మల్లయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ పోరాటంతోనే రైతులు, కార్మికులు,వ్యవసాయ కూలీలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.సిపిఎం పార్టీ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4కోడులుగా మార్చి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ఏడాది పూర్తవుతున్న నేటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభలకు బయలుదేరిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆంజనేయులు, జిల్లా నాయకులు కిషోర్, బాలయ్య, యాదయ్య, భాగ్యలక్ష్మి, మంజుల, పద్మ, ప్రజానాట్య మండలి కళాకారులు జగన్ తదితరులు ఉన్నారు.

## నేడు కల్వకుర్తిలో బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక




**కల్వకుర్తి డిసెంబర్ 14( ప్రజా జ్యోతి):**

నేడు కల్వకుర్తి పట్టణంలోని సిబిఎం కళాశాల మైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర,బాలికల జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి యాదయ్య గౌడ్,లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని సిబిఎం కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉదయం 8 గంటల నుంచి నిర్వహించే కబడ్డీ జట్ల ఎంపికలకు జిల్లాలోని ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు ఏదేని వయసు ధ్రువీకరణ పత్రంతో ఎంపికలో పాల్గొనవచ్చని వారు పేర్కొన్నారు.

## విద్యార్థులు లక్ష్యానికి అనుగుణంగా చదవాలి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్

**కల్వకుర్తి, డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి) :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా చదవాలని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్ హాజరయ్యారు. కమిషనర్ కు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్ ను ఆవిష్కరించి, మాట్లాడుతూ విద్యార్థులు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త డైట్ మెనూ ప్రారంభించిందని చెప్పారు. ఈ కొత్త డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందన్నారు.ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ




కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని విద్యార్థులు వాటిని సాధించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ద్వారా బయట నుంచి ఎలాంటి ఆహార పదార్థాలను తెప్పించు కోవద్దన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ స్వప్న, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- చదువుకు మించిన ఆస్తి లేదు
- విద్యార్థులకు మెస్ చార్జిలు, కాస్మోటిక్ చార్జీలు పెంపు
- ధన్యవాదాలు తెలిపిన విద్యార్థి లోకం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):**

చదువుకు మించిన ఆస్తి లేదని... ఉన్నత చదువులను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటుందని విద్యార్థులు ఉన్నతమైన చదువుపై దృష్టి సారించాలని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నతమైన విద్య అందించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరంలో గల బిసి వసతి గృహాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సందర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధి కోసం పలు చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలను 40 శాతం పెంచి ఇస్తోందని ఆయన తెలిపారు. గతంలో 3 వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చెల్లించే డైట్ చార్జీలను రూ.950 నుంచి రూ 1330కి పెంచిందని అలాగే 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ 1100 నుంచి రూ 1540 వరకు పెంచింది, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ 1500 నుంచి 2000 వరకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 11 సంవత్సరాల పైబడ్డ బాలికలకు 75 రూపాయల నుంచి 275 రూపాయలకు కాస్మోటిక్ చార్జీలను పెంచారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బాలుర కటింగ్ చార్జీలను రూ 62 నుంచి 150 రూపాయలకు పెంచింది. 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 11 సంవత్సరాల పైబడిన బాలురులకు రూ. 62 నుంచి 200 వరకు కటింగ్ చార్జీలను పెంచినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని నేడు



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉన్నత విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టిసారించి తగిన చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. నాలుగవ తరగతి నుంచి పీజీ విద్య వరకు ఒకే చోట ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని దాంతో తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థ మరింత పటిష్టంగా మారబోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు మండలం నాయకులు మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పీటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య వనపర్తి పట్టణం బీసీ వసతి గృహాల్లో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పడమటి ఆంజనేయస్వామి ప్రభోత్సవం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):**

శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆంజనేయస్వామి ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తెల్లవారుజామున ఆంజనేయస్వామి వారికి అభిషేకంతో పాటు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద పండితులచే పవమాన హోమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ప్రభోత్సవం చుట్టు ప్రదర్శనలు చేసి మహ మంగళారతి ఇవ్వడం జరిగింది. ప్రభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ ప్రభోత్సవాన్ని లాగారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి వారికి నెమలి వాహన సేవ,చిన్న రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు, రాజకీయ ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

# మద్దూర్ మండల నూతన యాదవ సంఘం ఎన్నిక

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్14:**

నారాయణపేట జిల్లా మద్దూరు అఖిలభారత మహాసభ యాదవ సంఘం ఆధ్వర్యంలో మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల యాదవులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దూరపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, దస్తప్ప గోపాల్, సెక్రెటరీగా దమగన్ పూర్ సాయి,జనరల్ సెక్రెటరీగా మల్లేష్ హనుమంతు సైదులప్ప, ట్రెజరర్ గా చేన్నప్ప ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు డిసెంబర్ 22 వ తేదీ రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణంలో జిల్లా కమిటీ ఎన్నికలు జరుగుతాయని ఇట్టి ఎన్నికల కార్యక్రమానికి విశిష్టాథితులుగా అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని



ప్రతి పల్లె నుండి యాదవ కుల బంధువులు అత్యధిక సంఖ్యలో హాజరై హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, వెంకటేష్ యాదవ్ నందిపాడు, వెంకటయ్య యాదవ్, గీతాంజలి స్కూల్, బస్వరాజు యాదవ్, గోవర్దన్ యాదవ్ పల్లెర్ల,మల్లేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు సాధ్యం

**– గురుకుల పాఠశాల,డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తా**

**– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి ఆకాంక్షించారు. శనివారం వనపర్తి నియోజకవర్గం లోని ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేసారు. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న భోజన వసతులను, సౌకర్యాలను పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో విద్యార్థుల నూతన ఆహార మెనూ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్య తనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఇటీవల సీఎం రేవంత రెడ్డి గురుకుల,వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థులకు 40 శాతం మిస్ చార్జీలను 200% కాస్మెటిక్ చార్జీలను పెంచిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చదువు కోసం ఎంతో ఖర్చు చేసి అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతిక విద్యను అభ్యసించి పోటీ ప్రపంచంలో తాము ముందు వరుసలో నిలవాలన్నారు. 2005వ సంవత్సరంలో ప్రాథమిక ఆశ్రమ పాఠశాలగా ప్రారంభించిన ఖిల్లా గణపురం ఆశ్రమ పాఠశాల నేడు 367 మంది విద్యార్థులతో ఉన్నత పాఠశాల వృద్ధి చెందిందన్నారు. ఒకప్పటికి ఇప్పటికీ పరిస్థితులు బాగుపడ్డాయని అన్నారు. కంబైండ్ రెస్పాన్సిబిలిటీ ద్వారా ఆశించదగ్గ ఫలితాలు సాధ్యపడతాయన్నారు. ఆశ్రమ పాఠశాలలో కావలసిన



మరమత్తు పనులు ఎండాకాలంలో పూర్తి చేసి నూతన పాఠశాలగా మారుస్తా మన్నారు. సిబ్బంది కొరతను త్వరలో పరిష్కరిస్తామన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ స్థలాన్ని చూయించగలిగితే గురుకుల పాఠశాలను, డిగ్రీ కళాశాలను తెచ్చేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక అధికారి సత్య నందం, మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి,ఎంపిడిఓ వెంకటయ్య చారి,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంలాల్,అర్ ఐ తిరుపతయ్య,పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షులు గంజాయి రమేష్ డాక్టర్ నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్ క్యామ బాలరాజ్ మున్నూరు జయకర్, చిట్యాల లింగస్వామి, పి యాదగిరి, ముజాహిద్, కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతుల పట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి కిసాన్ మోర్చా

**జడ్చర్ల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**

లగచర్ల రైతు హిరియ నాయక్ కు వేడి నీళ్లు వేసి ఆస్పత్రికి తీసుకువెళ్లిన తీరును ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ శనివారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బి బాలకృష్ణ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరంఅని. రైతు ఈరియా నాయక్ కు గుండెపోటు వచ్చింది నన్ను హాస్పిటల్ కి తీసుకెళ్లండి అని చెప్పిన కూడా పోలీసులు దారుణంగా చేతికి బేడీలు వేసి తీసుకెళ్లాడం బాధాకరంఅని. ఒక రైతును తీవ్రవాది లాగా తీసుకు వెళ్లడాన్ని చూస్తే రైతులపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో పెట్టుకోవద్దని రైతులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు కూడా మనుగుడా సాగించిన చరిత్ర లేదని లంగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ బిజెపి తరఫున వారికి అండగా ఉంటామని వారి తరఫున పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, పట్టణ అధ్యక్షులు సామల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, ఓబిసి పట్టణ అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు మల్లేష్, శివ శంకర్ రెడ్డి, శివ కిట్టు, శేఖర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం

**-మెగా లోక్ అదాలత్ లో 641 కేసులు పరిష్కారం**

**-కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి ఎ.శ్రీదేవి**




**కల్వకుర్తి డిసెంబర్ 14( ప్రజా జ్యోతి)**

రాజీమార్గమే రాజ మార్గమని కక్షిదారులు మనస్పర్ధలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటే కేసులు తగ్గుతాయని కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి ఎ శ్రీదేవి, జూనియర్ జడ్జి జె కావ్య,లు సూచించారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ జడ్జి ఎ శ్రీదేవి,జూనియర్ జడ్జి జె. కావ్య,ల అధ్యక్షతన మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల 641 కేసులను కక్షిదారులు పరిష్కారం చేసుకున్నారు. ఈనెల 9 నుంచి 14వరకు నిర్వహించిన మెగా లోక్ అదాలత్ ద్వారా ప్రభుత్వానికి 6,15,990/- రూపాయల ఆదాయం సమకూరిందని లోక్ అదాలత్ ఇంచార్జీ స్టాలిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి,వెల్దండ సిఐలు, నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సైలు మాధవరెడ్డి, వీరబాబు, మహేందర్ కురుమూర్తి, శంషుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరాజు, ఉపాధ్యక్షుడు ఎస్ మల్లేష్, కోశాధికారి మల్లేష్ యాదవ్, సీనియర్ అడ్వకేట్లు లక్ష్మణశర్మ, బృంగి అమరేందర్, భాస్కర్ రెడ్డి, మల్లేష్, కోర్టు కానిస్టేబుళ్లు సిబ్బంది తదితరులు ఉన్నారు..

# పౌష్టికాహారం అందించే మెస్ చార్జీల పెంపు

**–ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

సాంఘిక వసతి గృహాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా మెస్ చార్జీలను పెంచడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తుందని,గత 16 సంవత్సరాల క్రితం నిర్ణయించిన నెట్ మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు.విద్యార్థులు విద్యపై దృష్టి సారించి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించ చవచ్చని ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని,నవంబర్ మాసం నుండి పెంచిన మేస్ చార్జిల అమలులోకి వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమం లో అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి యువతి మృతి

**-హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యుల ఆందోళన**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

వైద్యం వికటించి యువతి మృతి చెందిన సంఘటన శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.యువతీ తండ్రి పిట్టల బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం...తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామానికి చెందిన వెంకటమ్మ బాలరాజు దంపతుల కుమార్తె పిట్టల జ్యోతి (32) జలుబుతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని పుల్లారెడ్డి హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వచ్చింది. యువతిని పరీక్షించిన డాక్టర్ కొద్దిసేపు ఆక్సిజన్ పెట్టి టాబ్లెట్స్ రాసి ఇచ్చారు టాబ్లెట్లు వేసిన కొద్దిసేపటికి యువతి అస్వస్థతకు గురై అహాస్పిటల్ ముందే మరణించింది.దీంతో కుటుంబ సభ్యులు వైద్యం వికటించి న కారణంగానే తమ కూతురి చనిపోయిందని బంధువులు హాస్పిటల్ ముందు యువతి మృతదేహాన్ని ఉంచి న్యాయం చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు...మృతురాలు జ్యోతి కి న్యాయం చేయాలంటూ బిఎస్పి నాయకులు పృథ్వీరాజ్, కళ్యాణ్, రామకృష్ణ తో పాటు మృతురాలి అన్న తదితరులు డిమాండ్ చేస్తూ హాస్పిటల్ బయట కూర్చుని ఆందోళన చేపట్టారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బిఎస్పి నాయకులను పోలీసులు స్టేషన్ కు తురులించారు.మా బిడ్డకు న్యాయం చేయండని మృతురాలి తల్లి రోదన పలువురిని కంటతడి పెట్టించింది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. అనంతరం మృత దేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. .వైద్యుల వివరణ:డాక్టర్ తెలిపిన వివరాల మేరకు వైద్యం కోసం వచ్చిన యువతి ఆరోగ్యం బాగాలేదని పెద్ద హాస్పిటల్కు తీసుకొని పోవాలని యువతీకి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని మెరుగైన వైద్యం కోసం పెద్ద హాస్పిటల్కు తీసుకుపోవాల్సిందిగా ముందే చెప్పా మని వైద్యులు తెలిపారు.

## సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు

**– రంజోల్ గ్రామంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రారంభించిన**

**జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ పట్టణ సమీపంలో రంజోల్ గ్రామంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా జడ్పీ సిఇఓ జానకీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ, భోజనం ఎలా ఉందో అడిగి తెలుసు కున్నారు.ప్రతి రోజు విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు.అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో జహీరాబాద్ యంపిడిఓ మరియు జహీరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మెరుగైన విద్య లభిస్తుంది...

**- విద్యార్థుల మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి...**
**- డిసిఓ రఘునాథ్ రావు**
**- ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి..**
**- కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్**
**- కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల సందర్శన**



**కల్వకుర్తి డిసెంబర్ 14( ప్రజా జ్యోతి):**

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్య లభిస్తుందని డిసిఓ రఘునాథ్ రావు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కామన్ డైట్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను డిసిఓ రఘునాథ్ రావు,కల్వకుర్తి, వంగూర్ మండలాల ఎంఈఓ లు శంకర్ నాయక్, మురళిమోహన్ చారి,లు సందర్శించారు.అనంతరం పాఠశాల ఆవరణలోని కిచెన్, వాష్ రూమ్,వసతిగృహంతో పాటు విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్మయి అధ్యక్షతన నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమాన్ని డిసిఓ రఘునాథ్ రావు,ఎంఈఓలు శంకర్ నాయక్, మురళీమోహన్ చారిలు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.గురుకులాల సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య వైద్యంతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన భోజనం అందిస్తుందని అన్నారు. విద్యార్థుల చదువుకు రాష్ట్రం ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు భవిష్యత్తు పెట్టుబడని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అంతకంటే ముందు డిసిఓ రఘునాథ్ రావు,ఎంఈఓలు శంకర్ నాయక్ మురళీమోహన్ చారి,లు విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వయసు ప్రిన్సిపల్ రూపారాణి, సిబ్బంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దోపిడి దొంగల బీభత్సం భయాందోళనలో ప్రజలు

**– పట్టపగలే ఇంట్లోకి చొరబడి దోపిడి**



**జడ్చర్ల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గం లోని నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ముగ్గురు ముసుగు దొంగలు పట్టపగలు బీభత్సం సృష్టించి ఓ ఇంటిలోని బీరువాలో దాచి ఉంచిన 85 వేల రూపాయలను, మరో 5 వేల రూపాయల విలువచేసే నల్ల పూసల పుస్తెల తాడును కొల్లగొట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొల్లూరు గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి ఆయన తండ్రి రాజేందర్ రెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దున్నే లేచి పొలం వద్దకు వెళ్ళగా రాజేందర్ రెడ్డి భార్య యాదమ్మ వంట పనులు ముగించుకొని ఇంట్లోని మంచంపై నడుం వాల్చింది. అదే సమయంలో ఇంటి ముందు ముఖానికి ముసుగు ధరించిన ఓ అగంతకుడిని కాపలాగా ఉంచి, ముఖాలకు ముసుగులు ధరించిన ఇద్దరు అగంతకులు ఇంట్లోకి చొరబడి ఇంటిలోని ఓ గదిలో దాచి ఉంచిన బీరువా తాళాన్ని తమ వెంట తెచ్చుకున్న ఇనుప రాడుతో బద్దలు కొట్టి అందులోని వస్తువులను చిందర వందరగా పడవేసి అందులో దాచి ఉంచిన 85 వేల రూపాయలను దోచుకున్నారు. అప్పుడే నిద్ర నుండి మేల్కొని ఇంట్లో అలికిడి కావడం గమనించిన యాదమ్మ వారిని చూసి భయభ్రాంతులకు గురై అరవడానికి ప్రయత్నించగా, ఆమెను గమనించిన ఇద్దరు అగంతకులు అరిస్తే చంపుతామని బెదిరించి తమ చేతిలో ఉన్న ఇనుప రాడుతో ఆమె చేతి మణికట్టుపై, కీళ్లపై విచక్షణా రహితంగా కొట్టి ఆమె మెడలో ధరించి ఉన్న నల్ల పూసల పుస్తెల తాడును బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యారు. వారు ఇంటి నుండి పరారైన తర్వాత తేరుకున్న యాదమ్మ లబోదిబోమంటూ అరవడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి చూసి వ్యవసాయ పొలంలో పనులు చేయడానికి వెళ్ళిన నాయిని జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డిలకు ఫోన్ చేసి జరిగిన సంఘటన గురించి సమాచారం అందించారు. వారు వెంటనే ఇంటికి వచ్చి చూసి జరిగిన విషయం గురించి తెలుసుకుని నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదును అందుకున్న ఎస్సై విక్రం క్లూస్ టీంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అక్కడ దొంగలకు సంబంధించిన ఆనవాళ్లను సేకరించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు. కాగా నవాబుపేట మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇంట్లో వ్యక్తులు ఉన్నా కూడా దర్జాగా పట్టపగలు అగంతకులు నానా బీభత్సం సృష్టించి దోపిడీకి పాల్పడడంతో మండల ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు వీలైనంత త్వరలో దోపిడి దొంగలను పట్టుకొని ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగించాల్సిన అవసరం ఎంతగానో ఉన్నది.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతిచిన ఉపాధ్యాయ సంఘం

**-రూ 10 వేల సహాయం చేసిన పిఆర్ టియు**



**తాండూర్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :**

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలంటూ చేపట్టిన ధర్నాకు తాండూరు నియోజకవర్గ పిఆర్టియు టిఎస్ (ఉపాధ్యాయ సంఘం )మద్దతుగా నిలిచింది. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా వికారాబాద్ పట్టణంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి పి ఆర్ టి యు టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన పిఎటియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అందుకు గాను (పి ఆర్ టి యు టిఎస్)ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దీక్షా శిబిరాన్ని సందర్శించి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంఘీభావాన్ని తెలిపి తాండూర్ నియోజకవర్గ పక్షాన రూ 10 వేల సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టియు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థి తల్లిదండ్రులతో సహపంక్తి భోజనం








**- జిల్లాలోని 157 రెసిడెన్షియల్ పాఠశాలలో పెరిగిన డైట్ చార్జీలు**

**- సంక్షేమ హాస్టళ్లలో ఎఅట్టహాసంగా కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం**

**- విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**- డైట్ మెనూచాట్ బుక్ లెట్ ను ఆవిష్కరించిన, జిల్లా ఎస్పీ ,కలెక్టర్**

**- అలరించిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

40 శాతం డేట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి సహా పంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బాజావత్ సంతోష్. శనివారం మహాత్మ జ్యోతి రావు పూలే బిసి బాలికల వసతి గృహంలో కామన్ డైట్ ప్లాన్ లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ ,కలెక్టర్,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. అదేవిధంగా నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతి రావు పూలే బిసి బాలికల వసతి గృహాన్ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు జిల్లా ఎస్పీ ,కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిప్రారంభించారు.జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాలకునివాళులర్పించారు.రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టగా జిల్లాల్లోని వివిధ వసతి గృహాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలు చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు భాగంగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతి రావు పూలే బిసి బాలికల వసతి గృహం లో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు పాఠశాలలోని స్టోర్ రూం ను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. లైబ్రరీలో అందుబాటులో ఉంచిన పుస్తకాలను, హెల్త్ కేర్ రూమ్ లో సదుపాయాలు, ఔషధాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 157 రెసిడెన్షియల్ పాఠశాలలో పెరిగిన డైట్ చార్జీలు ,8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జెస్ , కాస్మోటిక్ చార్జెస్,40 శాతం పెరిగాయని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించే దిశగా ఈరోజు నుంచి కొత్త డైట్ ప్లాన్ ప్రారంభమవుతుందని తెలియజేశారు. పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు పెరిగిన డైట్ చార్జీలను తెలియజేయగా తల్లిదండ్రులు ,విద్యార్థులు ఆనందంతో హర్షధ్వనాలు చేశారు. విద్యార్థులను ద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించిందని తెలిపారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టులు అంటే భయాన్ని విడనాడాలని, పాఠాలు అర్థం కాకపోతే సంకోచించకుండా ఉపాధ్యాయులను అడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదిగినా, తల్లిదండ్రులను మర్చిపోకుండా వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ మంచిగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు ఈ సమావేశంలో పాఠశాల, ప్రిన్సిపల్ లలిత కుమారి పాఠశాల యొక్క ప్రగతిని తెలియజేశారు. ఐదు ఎకరాలలో 700 మంది విద్యార్థులతో తమ పాఠశాల కొనసాగుతుందని కేంద్ర 0ప్రభుత్వం నిర్వహించే విజ్ఞానజ్యోతికి తమ పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఐఐటి నీట్ కోచింగ్ కూడా ఇస్తున్నట్లు తెలియజేశారు. తమ పాఠశాల గత సంవత్సరం 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిందని, తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీతో కలిసి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాసులు,తహసిల్దార్ తబితా రాణి , ఉపాధ్యాయులు అధిక మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్త జయంతి ఉత్సవాలు యజ్ఞాలు, హెూమాలతో ఆధ్యాత్మిక శోభ





**జహీరాబాద్, డిసెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం దీపం జ్ఞానానికి చిహ్నం, వెలుగు అభివృద్ధికి మార్గం.. అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి సమాజాన్ని విజ్ఞానం దిశగా జాగృతం చేయటమే దీపానికి లక్షణం. దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారని.. ఏ ఇంటిలో దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో.. ఆ ఇంట శ్రీ మహాలక్ష్మి ప్రవేశిస్తుందని కృష్ణ యజుర్వేదం చెబుతోందని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్తాత్రేయ జయంతి ముగింపు సందర్భంగా గురువారం రాత్రి ఆశ్రమ ఆవరణంలో నిర్వహించిన లక్ష దీపోత్సవం కన్నుల పండుగ కొనసాగింది. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. దత్త జయంతి సందర్భంగా రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కర్ణాటక, బీదర్, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు, చేసిన నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి.ఝరాసంగం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలను నుండే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఆశ్రమ తరపున అన్నదానం ఏర్పాటు చేశారు. ఘనంగా పల్లకి సేవ..దత్త జయంతి ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ బర్దిపూర్ మాడ వీధుల్లో ఊరేగించారు. బర్దిపూర్ కు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్‌కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# గురుకులాలపై ఉన్న అపోహలు తొలగిస్తాం

-మొదటిపేజీ తరువాయి

1971లో ఈ స్కూళ్లను ప్రారంభించి.. విద్యార్థులకు అవకాశం కల్పిస్తే ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్లుగా సెలెక్టర్ అయ్యారన్నారు. ప్రస్తుత టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వం, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఆ స్కూలే వాళ్లేనని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సమాజిక వర్గాలకు ఒక సంపూర్ణమైన నమ్మకం, విశ్వాసం కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర సహచర మంత్రులతో ఒక కమిటీ వేసి.. రెసిడెన్షియల్స్ విద్యా ప్రమాణాలను పెంచి నాణ్యమైన వసతులను కల్పించాలని ఒక ధృఢ సంకల్పింతోని ముందుకు వెళ్తున్నామన్నారు. నమ్మకం కలిగింది.తెలంగాణలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల దశదిశను మార్చే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడమే కాకుండా వాళ్లలో ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించి రాష్ట్ర పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయాలని ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని సీఎం చెప్పారు. రాష్ట్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐఎఫ్ఎస్ ఇతర ఉన్నతాధికారులను ఎవరికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడి రెసిడెన్షియల్ స్కూల్స్ లో పాల్గొనేందుకు ఒక నిర్ణయం తీసుకొని.. తాను సీఎంగా చిల్కూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నానన్నారు. ఇక్కడికి వచ్చాక వివిధ వృత్తులలో సెలెక్టయిన విద్యార్థులు, వాళ్లలో ఉన్న కళను ప్రదర్శించడం ద్వారా మల్టీ టాలెంటెడ్ విద్యార్థులు ఉన్నారని తనకు అవగాహన రావడంతో పాటు నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగిందన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్ల లాంటివని, అయితే వెల్ఫేర్లో పెట్టే ప్రతిపైసా ఖర్చు కాదన్నారు. ముఖ్యంగా విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని భవిష్యత్ సంపదకు పెట్టిబడి అని స్పష్టం చేశారు.

### పట్టించుకోని గత ప్రభుత్వం

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఈ చార్జీలు, మౌలిక వసతులకు సంబంధించిన అంశాలలో నాటి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తండాలు, గూడేలు, మారుమూల పల్లెల నుంచి వచ్చిన విద్యార్థులు కాస్మొటిక్స్ కోసం ఇబ్బందులు పడడం చూసి తాను నివేదిక తెప్పించుకొని చూస్తే 2008 నుంచి ఇప్పటి వరకు పెంచలేదని తేలిందన్నారు. అవి కూడా ఆరునెలలోసారి ఇచ్చేవారని, పెరిగిన ధరలకు అవి ఏ మాత్రం సరిపోయేవి కావన్నారు. స్కూళ్లపై విశ్వాసం కోల్పోయిన ప్రజలకు నమ్మకం కలిగేందుకు సింగిల్ స్ట్రోక్ లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని చెప్పారు. తెలంగాణలో దాదాపుగా 26వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో 23 లక్షల మంది చదువవుకుంటే.. 11 వేల ప్రైవేట్లో పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వివరించారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెబుతున్న వారు టీచర్ల కంటే ఎక్కువ విద్యా ప్రమాణాలు ఉన్నవాళ్లా... జీతభత్యాలు ఎక్కువనా.. ఆలోచన చేయాలన్నారు. అమెరికాలో ఉండే సిలికాన్ వ్యాలీకి వెళ్తే మన తెలుగువాళ్లు 60 శాతం ఉంటారని, మనమెందుకు మల్టీ ట్యాలెంటెడ్ స్టూడెంట్లను తయారు చేయలేకపోతున్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. ఇందుకోసం తనతో సహ అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. మారాల్సిన అవసరం ఉంది వందల మంది విద్యార్థులుంటే నాలుగే టాయిలెట్లు ఉన్నయని, తాగడానికి నీళ్లు లేవని, చలికాలం వస్తే కప్పుకోడానికి దుప్పట్లు కూడా లేవని పేపర్లు టీవీల్లో చూపిస్తుంటారన్నారు. పాఠశాల ప్రారంభోత్సవం రోజు స్కూల్ డ్రెస్సులు, టెక్స్ట్ బుక్కులు అందకపోవడమూ చూస్తున్నామని, ఇందుకు కారణం ఎవరని ప్రశ్నించారు. ఇంత పెద్ద వ్యవస్థ ఉన్నా.. ఎందుకు సమస్య పరిష్కరించుకోలేకపోతున్నామో ఆలోచన చేయాలన్నారు. ఇక నుంచి ఒకసంవత్సరం ముందు నుంచే ప్రణాళిక చేసుకొని... విత్ ఇన్ ద టైం పాఠపుస్తకాలు, డ్రెస్సులు అందించాలని నిర్ణయించామన్నారు. గతంలో డ్రెస్సులు కుట్టే బాధ్యత ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేవారని, తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఉండే 65 లక్షల మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. రూ.25 ఉన్న డ్రెస్ కూలీని రూ.75కు పెంచి మొన్నటి



స్కూల్స్ ప్రారంభం రోజు ఒక్కొక్క జత అందజేయగలిగామన్నారు. అదేవిధంగా హాస్టళ్లలో ఈ మధ్యకాలంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడమేకాదు ఒక అమ్మాయి చనిపోవడం చూశామని, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా బాగలేకనే వారి పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారే తప్ప ప్రేమ లేక కాదన్నారు. ఇక నుంచి కలెక్టర్ సహా అధికారులు, ఎమ్మెల్యేలు హాస్టళ్లను విజిట్ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. కొన్ని సార్లు డైట్, మౌలిక వసతుల విషయంలో మాట్లాడితే మాకు ఆరు నెలలు, 8 నెలలు బిల్లులు రావడం లేదని, కిరాణా కొట్టుల్లో తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టాలంటే ఎక్కడో ఒక దగ్గర నాణ్యత తగ్గించాలని చర్చలు వస్తున్నాయన్నారు. ఇకనుంచి ఆ పరిస్థితి ఉండదనవి గ్రీన్ చానల్ ద్వారా ప్రతి నెలా 10 లోపు రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలకు సంబంధించిన అన్నినిధులు, ఆటోమెటిక్ గా విడుదలయ్యేటట్లు ఆర్థిక శాఖ మంత్రి, అధికారులను ఆదేశించానన్నారు. అంతేకాదు అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు.

### టాటా కంపెనీతో టైఅప్

తెలంగాణలో 75 ఐటీఐ(ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్)లను 60 ఏండ్ల కింద మొదలు పెడితే వాటి సెలబస్ ఆరోజుల్లోనే నిర్ణయించారు. ప్రపంచం ఎంతో వేగంగా ముందుకెళ్లింది గాని అక్కడి సెలబస్ మారలేదు. ప్లంబర్, మెకానిక్, ఇతర అంశాల్లో అక్కడ ట్రైనింగ్ తీసుకొని బయటికి వస్తే బయట ప్రపంచంలో ఉన్న దానికి ఏ మాత్రం పొంతన ఉండడం లేదన్నారు.

అందేకే టాటా ఇనిస్టిట్యూట్తోని మాట్లాడి.. 75 ఐటీఐలను ఏటీసీ(అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లు)గా మార్చాలని నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు రూ.2,400 కోట్లు ఖర్చవుతే.. రూ. 2,100 టాటా కంపెనీనే పెడుతోందన్నారు. అందులో చేరుతున్న వారికి ఈ పోటీ ప్రపంచంలో ఏ టాలెంట్ అవసరం ఉందో.. ఆ టాలెంట్ నేర్పించి.. వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు టాటా కంపెనీ ముందుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీర్లు పట్టాలు తీసుకొని బయటికొస్తే 10 వేల మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదని ఇందుకు నైపుణ్యం లేకపోవడమే కారణమన్నారు. అందుకే ఇంజినీరింగ్లో రెండేళ్లు థియరీ నేర్చుకుంటే.. మరో రెండేళ్లు ప్రాక్టికల్గా మల్టీ నేషనల్ కంపెనీల్లో శిక్షణ పొందేవిధంగా.. సెలబస్ విధానాన్ని మార్చాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

### యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

ప్రభుత్వ ఆధ్వర్యంలో చాలా వర్సిటీలు ఉన్నాయని, అయితే అవి అనుకున్నంత పనిచేయడం లేదని సీఎం చెప్పారు. అందుకే తాము రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని 60 ఎకరాలల్లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీనికి పీపీపీ(పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిప్). ఈ రోజు మహేంద్ర వెహికల్స్ మనం చూస్తున్నామని, అంత పెద్ద కార్పొరేట్ సంస్థ యజమాని యంగ్ ఇండియా యూనివర్సిటీ చైర్ పర్సన్. అతనే బోర్డు చైర్మన్గా ఉండాడని, రెడ్డిల్యాబ్స్, అరబిందో లాంటి ఫార్మాకంపెనీలు, వివిధ ఐటీ కంపెనీలకు సంబందించిన సీఈవోలు ఆ బోర్డు డైరెక్టర్లుగా ఉండారని చెప్పారు. వాళ్లే సెలబస్ తయారు చేసి, వాళ్లే విద్యార్థులను సెలెక్ట్ చేసి వాళ్లే ట్రైనింగ్ ఇస్తారని వెల్లడించారు. సర్టిఫికెట్ కోర్సులు, డిప్లొమా కోర్సులు, డిగ్రీ కోర్సులు వాళ్లకు నేర్పించి.. ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇది దేశానికే ఆదర్శంగా నిలువబోతోందని చెప్పారు. 140 కోట్ల జనాభాకు ఒక్క మెడల్ కూడా రాలే మొన్న జరిగిన



ఒలంపిక్ గేమ్స్లో .140 కోట్ల జనాభా ఉన్న మనం ఒక్క గోల్డ్ మెడల్ కూడా తెచ్చుకోలేదని సీఎం అన్నారు. తాను మొన్న సౌత్ కొరియాలోని స్పోర్ట్స్ యూనివర్సిటీకి పోయానని, ఆ దేశానికి 32 మెడల్స్ వస్తే ఈ ఒక్క యూనివర్సిటీలోనే 16 మెడల్స్ వచ్చాయని గుర్తుచేశారు. అర్చరీలో ఒక అమ్మాయికి 3 గోల్డ్ మెడల్స్ వచ్చాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరపున ఆలోచన చేసి 2028 ఒలంపిక్స్లో కచ్చితంగా రాష్ట్రానికి సంబంధించిన క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభించుకుంటున్నామని ప్రకటించారు. మొన్ననే ఆర్డినెన్స్ తీసుకొచ్చామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసిన స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తామన్నారు. నైపుణ్యం ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వం ఖర్చులతో వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

### చిల్కూరు అన్నీ ఇస్తాం

ప్రిన్సిపల్ టాయిలెట్లు, క్లాస్ రూమ్స్, స్టేడియం గురించి అడిగారు.. తప్పకుండా చిల్కూర్ రెసిడెన్షియల్ స్కూల్కు ఏ ఒక్కటి తక్కువ ఉండడానికి వీల్లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఎస్సీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్కు సూచించారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా ఇందుకు కావాల్సిన అన్ని అంశాలపై ప్రతిపాదనలు తీసుకొని రావాలని, వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 1987లో మొదలైన ఈ స్కూల్కు అప్గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవే కాకుండా ఎస్సీ, బీసీ వెల్ఫేర్ స్కూళ్లు మంజూరయ్యాయి గాని, వసతులు లేవు. పౌల్ట్రీ ఫామ్స్లోనే దివాళా తీసిన కాలేజీల్లోనే ఈ స్కూళ్లు నడుపుతున్నారన్నారు. అందుకే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అని నూతన విధానం మన తీసుకొచ్చామని చెప్పారు. ప్రతినియోజకవర్గంలో 25 ఎకరాలల్లో రూ.120 నుంచి రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టి.. అద్భుతంగా కార్పొరేట్ స్కూల్స్ లెవల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలందరూ 2000 నుంచి 2500 వరకు ఒకే దగ్గర చదువుకునే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. అందుకే విద్యాశాఖను తన దగ్గర పెట్టుకున్నానని, స్వయంగా ముఖ్యమంత్రి తానే వీటన్నింటినీ పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. ఈ సారి విద్యాశాకకు రూ.21 వేల కోట్లు కేటాయించామని, అవసరమైతే ఇవి భవిష్యత్లో మరింత పెంచుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమం అధ్యక్షతగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, షాబాద్ దర్శన్. నారాయణపురం మహేందర్ ముదిరాజ్. రియాజ్. పట్నం రామ్ రెడ్డి. వెనట్ల రాజు గౌడ్. కాంగ్రెస్ నాయకులు .విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలి







ఓయూ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ప్రజా కళాకారుడు దరువు అంజన్న
- నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు పోరాడుతా ప్రజా కళాకారుడు దరువు అంజన్న
- పదేళ్ల కెసిఆర్ పరిపాలనలో కళాకారులకు అన్యాయం జరిగింది
- కళాకారుల బతుకులతో రసమయి చెలగాటమాడాడు ప్రజా కళాకారుడు నేర్నాల కిషోర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాకు చేయూతని ఇస్తుందన్న ఆశాభావం
- అనుమోజ్ వెంకన్న

**రాయపోల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** ప్రజల కొరకు పాటుపడే కళాకారులం పగలు రాత్రి వెన్నెలిచ్చే సూర్యచంద్రులం అంటూ పాటల పల్లకిలో 32 గంటల దగాపడ్డ కళాకారుల దప్పుల మోత అనే స్లోగన్ తో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన ఈ సభ కళాకారుల ఆటపాటలతో దద్దరిల్లింది, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సభ కళాకారుల కన్నీళ్లను పంచుకుంది. రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు తమ గోడును ఆటపాటల ద్వారా వెల్లడించుకున్నారు,20 ఏళ్ల తెలంగాణ కళాకారుల ఉద్యమం మట్టిలో పోసిన పన్నీర్ అయిందిఈ సందర్భంగా కవి, గాయకులు,ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఏ కళాకారుని తట్టిన దుఃఖం తన్నుకొని వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, గత 20 ఏళ్లుగా ఎన్నో ఎతలకు ఓర్చి తిన్నా తినకున్నా పోరాటాన్ని ముందుండి నడిపించిన కళాకారులు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరగక కష్టాల పాలయ్యారని , తెలంగాణ వస్తే తమ బతుకుల్లో వెలుగులు వస్తాయని పరితపించిన కళాకారుల ఆశలు అడియాశలు అయ్యాయని 2015లో నేర్నాల కిషోర్,దరువు అంజన్న, బీసీ రామలింగం, విష్ణు కిషోర్, వద్దేపల్లి శ్రీనివాస్, బోనాల ప్రకాష్, జంగు ప్రహ్లాద్ వంటి కళాకారుల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేసి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేసిందని అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి మాకు మద్దతు నుంచి భరోసా ఇచ్చి కాపాడారని, కాబట్టి ఆయనకు కళాకారుల బాధలు తెలుసు కాబట్టి ఇప్పుడు వారికి ఉద్యోగాలు కల్పించి వారి బతుకుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సాంస్కృతి సారధిని తప్పుదారి పట్టించారుతెలంగాణ సంస్కృతిక సారధిలో తమ ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని,నిరుద్యోగ కళాకారుల తిరుగుబాటుతో నోటిఫికేషన్ వేసి తిరిగి ఆ పాత కళాకారులకె ఉద్యోగాలు కట్టబెట్టారని దుయ్యబట్టారు.సారధిలో కొంతమంది కళాకారులు ఉద్యోగం చేయకుండానే జీతాన్ని తీసుకుంటున్నారని చెప్పి ప్రశ్నించారు, కొంతమంది సారధి కళాకారులు బయట ప్రోగ్రామ్స్ చేస్తూ, డి పి ఆర్ ఓ ప్రోగ్రాం చేస్తూ, ప్రజా కళాకారుల పొట్టగొడుతున్నారని, అటువంటి ఆర్టిస్టుల పేర్లను తమ దృష్టికి తీసుకురావాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నము చేస్తామని అన్నారు, సారధిలో ఉన్న 200 మంది డబ్బింగ్ అండ్ ఫేక్ ఆర్టిస్టులను వెంటనే తొలగించి ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి నిజమైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాకారులందరూ ఏకదాటిపై నడవాలికళాకారులు అందరు కలిసి ఏకదాటిపై నడిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఉద్యమాన్ని ముందుకు నడపాలని ఆయన హితువు పలికారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా తన భుజంపై ఉద్యమాన్ని మోస్తున్న అనుమోజు వెంకన్నను అభినందించారు, మునుగోడు ఉప ఎన్నికల అప్పుడు టిఆర్ఎస్ వాళ్ళు 20 లక్షలు ఇస్తామని ఆశ చూపిన దాన్ని వెంకన్న తిప్పి కొట్టారని గుర్తు చేశారు.నిరుద్యోగుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాంత్వరలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కమిటీ కార్యచరణ చేపట్టి రాష్ట్రంలో పర్యటిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు.

## మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్.**

**మేడిపల్లి :** జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెల్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్గం మహేశ్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేశ్, వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు

## మహేంద్ర హిల్స్ గురుకులంలో మంత్రి ఉత్తమ్ కుమార్

**సికింద్రాబాద్..** మహేంద్ర హిల్స్ లోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు.అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 25 లక్షల రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును బంగారు మాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 8 సంవత్సరాల తర్వాత డైట్ మెనూ చార్జీలు 40 శాతం పెంచినట్లు, కాస్మోటిక్ కోసం 200 శాతం పెంపొందించినట్లు తెలిపారు. డైట్ మెనూ కాస్మెటిక్స్ పెంపు మూలంగా ప్రభుత్వానికి 470 కోట్ల అదనపు భారం పడుతుందని వెల్లడించారు. గురుకులాలతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టిక బలవర్ధక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

# 4జీ , 5జీ సెల్యులార్ టెక్నాలజీల మధ్య, ఒక జీ అత్యంత ముఖ్యమైనది

**ఎవరూ క్యాన్సర్ బారిన పడవద్దు: శ్రీ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్**

**హైదరాబాద్ :** గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ యొక్క 11వ వార్షిక నివేదికను ఇతర ప్రముఖులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఆవిష్కరించారు. శుక్రవారం రాత్రి నగరంలోని జూబ్లీహిల్స్ హోటల్ దస్పల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.క్యాన్సర్ బతికి ఉన్నవారి గురించి ప్రస్తావిస్తూ, క్యాన్సర్ కాంకరర్ అనేది ఉపయోగించడానికి అత్యంత సముచితమైన పదం, మరియు ఇది స్ఫూర్తిదాయకంగా కూడా ఉంది. ప్రభుత్వానికి పరిమిత వనరులు ఉన్నాయి మరియు ప్రైవేట్ సంస్థలకు వారి సవాళ్లు ఉన్నాయి. ఉఅఈ వంటి లాభాపేక్షలేని సంస్థలు ప్రజారోగ్యంలోని అంతరాలను పూడ్చివేసి కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.క్యాన్సర్‌తో ఎవరూ బాధపడవద్దు. మేము 3జీ, 4జీ మరియు ఇప్పుడు 5జీ పరిభాష, సెల్యులార్ టెక్నాలజీలను వింటున్నాము. కానీ అతి ముఖ్యమైన జి 'మంచితనం'. మన మంచితనం ద్వారా కనెక్టివిటీని నిర్ధారిద్దాం, అని ఆయన అన్నారు. జీసీఎఫ్ వారి అడుగుజాడలను ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించాలని కూడా ఆయన సూచించారు. సపోర్టింగ్ ఆర్గనైజేషన్స్‌ను కూడా అవార్డులతో సత్కరించారు. 11వ వార్షిక నివేదికను అందజేస్తూ సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ క్యాన్సర్ మరణశిక్ష కాదని, ఇది జయించదగిన సవాలు అని అన్నారు. సంవత్సరానికి, జీసీఎఫ్ ఉచిత మొబైల్ స్క్రీనింగ్ ద్వారా లక్ష మంది జీవితాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది నాన్-కమ్యూనికేట్ వ్యాధులు. నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు చికిత్సను గ్రామీణ వర్గాల ఇంటి వద్దకు తీసుకురావడం, లెక్కలేనన్ని జీవితాలను మార్చడం దీని లక్ష్యం. ఇంకా మాట్లాడుతూ, క్యాన్సర్ భారాన్ని తగ్గించే గొప్ప మిషన్‌తో ఉఅఈ ప్రారంభించబడిందని ఆయన అన్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అని విస్తృతంగా పిలువబడే గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్ క్యాన్సర్ ఫౌండేషన్ మానవాళికి 11 సంవత్సరాల సేవను జరుపుకుంది. సహకారాలు మరియు పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రముఖ రచయిత అరుణ్ తివారీ, శ్రీధర్, పోషకుడు మరియు జీసీఎఫ్ ఫౌండేషన్ యొక్క రెండు వందల మందికి పైగా మద్దతుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

